తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రఢం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
07 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 117
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# కాంగ్రెస్ గ్యారంటీ గోల్డెన్ గ్యారెంటీ

## మీ ప్రకటన వేదనకు, ఆశ్చర్యానికి గురి చేసింది



- రుణమాఫీ పై వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాం
- ఇవిగో వాస్తవాలు
- తెలంగాణ రైతుకు మద్దతివ్వండి

ప్రధాని మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ

హైదరాబాద్

రైతు రుణమాఫీపై తమ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందనీ, ఆ విషయం మీరొచ్చి అడిగితే ఏ రైతు అయినా చెప్తారంటూ ప్రధాని మోడీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. మోడీ మహారాష్ట్ర ఎన్నికల ముందస్తు ప్రచారంలో భాగంగా ''దేశవ్యాప్తంగా ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీలు ఇస్తుంది. గెలిచాక మాత్రం వాటిని విస్మరిస్తుంద''టూ ఆరోపించారు. అందుకు ఉదాహరణే -మిగతా 2 లో



## అమెరికాను చూసి ప్రపంచం నవ్వుతోంది

– ట్రంప్


బట్లర్

ప్రపంచ వేదికపై అమెరికా గౌరవం కోల్పోయి నవ్వుల పాలయిందని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వింగ్ స్టేట్ పెన్సిల్వేనియాలో జరిగిన ప్రచార కార్యక్రమంలో అన్నాడు. ట్రంప్ బట్లర్ నగరంలో తన ఎన్నికల ప్రచారానికి మద్దతుగా ర్యాలీని నిర్వహించాడు. జూలైలో హత్యాయత్నం నుంచి బయటపడిన ప్రదేశానికి తిరిగి వచ్చాడు. రిపబ్లికన్ పార్టీ నామినీ అయిన డోనాల్డ్ ట్రంప్ -మిగతా 2 లో



## మూసీ సుందరీకరణ రెండేండ్ల తర్వాతే!

- కూల్చివేతల వరకు ఆగాల్సిందే
- భూముల స్వాధీనమే సవాలు
- భూమి లెక్క తోనే మాస్టర్‌ప్లాన్
- స్పష్టం చేసిన ఎంఆర్‌డీసీఎల్



హైదరాబాద్

మూసీ సుందరీకరణ కోసం అక్రమనిర్మాణాల పేరిట పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం నిరాశ్రయులుగా మారుస్తుంటే.. ఆ భూములను స్వాధీనం చేసుకునే వరకు పనులు మొదలుపెట్టకూడదనే యోచనలో అధికారులు ఉన్నారు. భూముల స్వాధీనం చేసుకున్న తర్వాతే పనులు -మిగతా 2 లో

# దమ్ముంటే అభివృద్ధికి నిధులిప్పించండి



## మూసీ ప్రక్షాళనపై అర్ధరహిత విమర్శలు తగవు

- ఈటలా.. మోడీ దగ్గరకెళ్లి అడుగుదాం పదా
- బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు సలహాలివ్వండి
- హరీశ్‌రావు, కేటీఆర్ వారంపాటు మూసీ పక్కన ఇండ్లల్లో ఉండండి కష్టాలేంటో తెలుస్తాయి
- బాధితుల కోసం ప్రత్యేక కాలనీలు..అక్కడే విద్యాసంస్థలు
- ఉద్యోగ నియామక పత్రాల అందజేతలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అర్ధరహిత విమర్శలు చేయడం తగదనీ, దమ్ముంటే కేంద్రం నుంచి అభివృద్ధికి నిధులిప్పించాలని బీజేపీ ఎంపీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ -మిగతా 2 లో



## మసీదుపై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

ఈ దాడిలో 26 మంది మృతి

మసీదు లక్ష్యంగా ఇజ్రాయిల్ బలగాలు దాడులు

గాజా స్ట్రిప్

ఏడాదికాలంగా యుద్ధోన్మాదంతో అమానవీయ దాడులను కొనసాగిస్తున్న ఇజ్రాయిల్ ఆదివారం మరోమారు దాష్టీకానికి పాల్పడింది. సెంట్రల్ గాజాలో ఓ మసీదుపై ఆదివారం తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 26 మంది మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న మసీదును లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ బలగాలు ఈ దాడులకు పాల్పడటం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. డెయిర్ అల్ -బలాహ్ పట్టణంలోని అల్-అక్సా అమరవీరుల ఆస్పత్రికి సమీపంలో ఉన్న ఈ మసీదు ఇటీవల శరణార్థి శిబిరంగా మారిందని, -మిగతా 2 లో



## దేశానికి ఆదర్శంగా కొత్త రెవిన్యూ చట్టం

- యాచారం, తిరుమలగిరి ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- త్వరలో యంత్రాంగం పునరుద్ధరణ
- డిప్యూటీ కల్లెక్టర్ల ముఖాముఖిలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్

దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా 'తెలంగాణ రెవెన్యూ చట్టం-2024'ను తీసుకురాబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కల్లెక్టర్లతో ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోనే విధంగా రెవెన్యూ -మిగతా 2 లో

## పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి నాంది



హైదరాబాద్

సికింద్రాబాద్–గోవా బైవీక్లీ రైలుతో పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి మరింత దోహదపడుతుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం -మిగతా 2 లో

# రైతన్నల బలిదానాలకు రేవంత్‌రెడ్డి కారణం



- రైతన్నల్లారా ధైర్యం కోల్పోవద్దు
- రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమే.
- ట్విట్టర్ వేదికగా రైతులను ఓదార్చిన కేటీఆర్

–హైదరాబాద్

పొలం ఉన్న రైతులనూ పొట్టబెట్టుకుంటున్నారనీ, కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారనీ, ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి సర్కారే కారణమంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం ట్వీట్ -మిగతా 2 లో



## మీ రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

- 22 రాష్ట్రాలలో ప్రజలకు ఉచిత విద్యుత్ అందించాలి
- కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ

ఢిల్లీ శాసనసభ ఎన్నికలు జరిగే లోగా బీజేపీ అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలలో ప్రజలకు ఉచిత విద్యుత్ అందించాలని అమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# దమ్ముంటే అభివృద్ధికి నిధులిప్పించండి

(మొదటి తరువాయి)

విసిరారు. ఈటలా..మోడీ దగ్గరకెళ్లి నిధులు అడుగుదాం పదా అని అడిగారు. సబర్మతి నది ప్రక్షాళనకు లేని ఆటంకం మూసీ ప్రక్షాళనకు ఎందుకని ప్రశ్నించారు. హరీశ్‌రావు, కేటీఆర్‌లను వారం పాటు మూసీ పక్కన ఇండ్లలో ఉంచితే అక్కడి ప్రజలు పడే కష్టాలేంటో తెలుస్తాయన్నారు. మల్లన్న సాగర్‌లో 60 వేల ఎకరాలను సేకరించి బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వనివాళ్లు కూడా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్షన్నర కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారనీ, మూసీ ప్రక్షాళన కోసం పదివేల కోట్ల రూపాయలు ఖర్చుపెడితే తప్పేంటని నిలదీశారు. బాధిత కుటుంబాలకు ఆదుకునేందుకు సలహాలివ్వాలని ప్రతిపక్షాలను కోరారు. మూసీ రివర్ ప్రక్షాళన బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక కాలనీలు కట్టిస్తుందని భరోసానిచ్చారు. అక్కడే వారికి ఇంటర్, ఐటీఐ, అవసరమైతే ఇంజినీరింగ్ కాలేజీని కూడా కట్టిస్తామని హామీనిచ్చారు. నూతనంగా నియామక పత్రాలు అందుకున్న వారికి ఇది ఉద్యోగం మాత్రమే కాదనీ భావోద్వేగం అని చెప్పారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, లైబ్రేరియన్లు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ ఉద్యోగాలకు ఎంపికైన 1635 మందికి నియామక పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క), పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, కె.కేశవరావు, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ..గత ప్రభుత్వం వివిధ శాఖలకు సంబం ధించిన నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నదనీ, ఉద్యోగాలు ఇవ్వడం బాధ్యతగా భావించలేదని విమర్శించారు. ఉద్యోగాల కోసం నిరీక్షించి..నిరీక్షించి ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయే పరిస్థితిని కేసీఆర్ తెచ్చుకున్నారన్నారు. నిరుద్యోగ జంగ్ సైరన్ మోగించిన నాడు వాళ్ల ఉద్యోగాలు ఊడితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలొస్తాయని చెప్పాననీ, ఇప్పుడు అదే జరుగుతున్నదని చెప్పారు. తమ పార్టీ కార్యకర్తల కంటే ఎక్కువ కష్టపడి కాంగ్రెస్‌ను గెలిపించిన నిరుద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 90రోజుల్లోనే ప్రమాణ స్వీకారం చేసిన చోటే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని చెప్పారు. దసరా పండగ నాడు ఉద్యోగం పొందిన కుటుంబాల్లో ఆనందం చూడాలనే 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. వందలాది మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కాబోతున్న ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌ను వరదల నుంచి కాపాడి తాగు, సాగునీటిని అందించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజినీర్లను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణంలో పాలుపంచుకుని ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా నిర్మించాలని యువ ఇంజినీర్లకు సూచించారు. హైదరాబాద్‌లో చార్మినార్, ఉస్మానియా ఆస్పత్రి, అసెంబ్లీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం లాంటి ఎన్నో చారిత్రాత్మక, అద్భుత కట్టడాలున్నాయని వివరించారు. వందేండ్ల తెలంగాణ ఒకవైపు.. పదేండ్ల దుర్మార్గం మరోవైపు స్పష్టంగా కనిపించిం దన్నారు. కాళేశ్వరం కట్టినవారిని ఆదర్శంగా తీసుకుం టారో..నాగార్జున సాగర్‌ను కట్టిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఆలోచిం చుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయిన కవితకు ఎమ్మెల్సీ, మరో బంధువుకు ప్లానింగ్ కమిటీ ఉపాధ్యక్షులు పదవిని కేసీఆర్ ఇచ్చుకున్నారనీ, 2015లో నోటిఫికేషన్లు ఇచ్చిన వాళ్ళకు నేటికీ ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం గొప్పతనాన్ని, విద్యార్థి నిరుద్యోగుల త్యాగాలను కేసీఆర్ కవచంగా మార్చు కున్నారని విమర్శించారు. ప్రజలు పసిగట్టి బుద్ధిచెప్పడంతో ఆ ముసుగు తొలగించుకుని ఇప్పుడు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. అక్టోబర్ తొమ్మిదో తేదీన 11,063 మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించబోతున్నామని మరోమారు ప్రకటించారు. ఇది తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి, బాధ్యతకు నిదర్శనమన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీని ప్రక్షాళన చేసి తీరుతాం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ మురికిని ప్రక్షాళన చేయడం ఆపబోమనీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ జరుగుతుందని మరోమారు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రైతన్నల బలిదానాలకు రేవంత్‌రెడ్డి కారణం

(మొదటి తరువాయి)

చేశారు. 'ఓవైపు సాగునీటి సంక్షోభం. మరోవైపు రుణమాఫీ ద్రోహం.ఇంకోవైపు రైతు భరోసా మోసం. కౌలు రైతులకూ అందని సాయం' అంటూ విమర్శించారు.రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం నెలకొందని తెలిపారు. వందలాది మంది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ఈ ప్రభుత్వంలో చలనం లేదని విమర్శిం చారు. సీఎం రేవంత్‌రెడ్డికి సోయి లేదని, ప్రభుత్వానికి బాధ్యత లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండగలా మార్చిం దన్నారు. రైతన్నల చేతిలో దండన తప్పదని అన్నారు. 'అన్నదాతలారా ఆత్మస్థైర్యం కోల్పోకండి..! ముంచే రోజులు పోతారు.మళ్లీ మంచి రోజులొస్తారు' జై కిసాన్ అంటూ వ్యాఖ్యానించారు. కాగా రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు? అని పోస్టు చేశారు. మహి ళలకు వంద రోజుల్లోనే నెలకు రూ.2500, అవ్వ, తాతలకు నెలకు రూ. 4000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? అని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.మూసీ సుందరీకరణ పేరిట రూ. లక్షన్నర కోట్లు లూటీకి తెరతీసిన ఘనుడు ఎవరు? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేసేడానికి మనసురాట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశు భ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుకోవాలా? అని నిలదీశారు. తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం? బతుకమ్మ అంటే గిట్టదా?పట్టదా? ఈ ముఖ్యమంత్రికి? సీఎంను ప్రశ్నించారు.

# మూసీ సుందరీకరణ రెండేండ్ల తర్వాతే!

(మొదటి తరువాయి)

మొదలవుతాయని, అప్పటివరకు కనీసం కాగితాలపై కూడా ప్రణాళికలు రూపొందించే ఆలోచనేలేదని తెలిసింది. దీనిని బట్టి మూసీ సుందరీకరణ మొదలుకావాలంటే మరో రెండేండ్లు ఆగాల్సిందే.స్వాధీనమే అసలు సమస్య మూసీ ప్రక్షాళన పర్వంలో 45 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న రెసిడెన్షియల్, ఇండస్ట్రియల్, మతపరమైన స్థలాలను స్వాధీనం చేసుకోవడమే పెద్ద సవాలుగా మారనున్నది. ఇప్పటికే రివర్ బెడ్‌లో ఉన్న నిర్మాణాల గుర్తింపుతో హైదరాబాద్ అల్లకల్లోలమైంది. ప్రాథమికంగా 16వేల నిర్మాణాలు అని చెప్పినా మార్కింగ్ తర్వాత ఆ సంఖ్య 40వేలకు పైనే ఉందని అంచనాకు వచ్చారు. ఎఫ్‌ఆర్‌ఎల్ పేరిట గీసిన గీతలతో మూసీలో కొట్టుకుపోయే నిర్మాణాలు లక్షన్నరపైనే ఉంటుందనే వెల్లడైంది. ఇక బఫర్ జోన్ పరిధి కూడా నిర్ధారణ జరిగితే ఈ సంఖ్య మరో రెండు లక్షలు దాటే అవకాశం ఉందని మూసీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఈ లెక్కన ప్రభుత్వ భూము ల్లో నివాసితులుగా ఉన్న వారి తరలింపు సులభంగానే జరిగింది.కానీ పట్టా భూము లు, అన్ని అనుమతులతో చేపట్టిన లే అవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసుకుని, అధికారిక అపార్టుమెంట్లలో ఉంటున్న వారిని ఆస్తుల స్వాధీనం సాధ్యమయ్యే పని కాదు. ఇప్పటికే జనాలు తమ నివాసాలను కాపాడుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయి స్తున్నారు. దీంతో మూసీ ప్రక్షాళన మరింత జాప్యం కానున్నది. అయినా భూములు స్వాధీనం తర్వాతే మూసీ బ్యూటీఫికేషన్ పనులు చేపట్టాలని ఎంఆర్‌డీసీఎల్ అధికారులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీ గోల్డెన్ గ్యారెంటీ

(మొదటి తరువాయి)

తెలంగాణలో రైతు రుణమాఫీ అంటూ ప్రస్తావించారు. 'ఎన్నికల వేళ రుణ మాఫీ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ పథకాన్ని అమలు చేయలేదు. ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ అలానే చేస్తుంది' అంటూ మోడీ చేసిన విమర్శలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఆదివారం ప్రధాని మోడీకి బహిరంగ లేఖ రాశారు. మీ ప్రకటన ఆవేదనను, ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వాస్తవాలివే అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి లేఖలోని అంశాలివే 'ప్రియమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ.తెలంగాణలో రైతుల రుణమాఫీ గురించి మీరు ప్రస్తావించారు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రుణమాఫీని విజయవంతంగా అమలు చేశాం. పథకం అమలు గురించిన వాస్తవాలను మీతో పంచుకోవాలని అనుకుంటున్నా. వాగ్దానం చేసిన విధంగా రూ.2లక్షల రుణాన్ని పూర్తిగా మాఫీ చేశాం. మొత్తం 22,22,067 మంది రైతులకు, రూ.17,869.22 కోట్లు వారి ఖాతాల్లో వేశాం. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇదే అతిపెద్ద వ్యవసాయ రుణమాఫీ. రూ.2లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులకు పైమొత్తాన్ని చెల్లించిన తర్వాత రుణమాఫీ అమలు చేస్తున్నాం. కాంగ్రెస్ గ్యారెంటీ గోల్డెన్ గ్యారెంటీ అని అన్నదాతలు నమ్ముతున్నారు. వారి సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అంకితభావాన్ని మీరు శంకించలేరు. వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ సర్కారు నమూనాగా నిలుస్తున్నది. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ఈ ప్రయత్నంలో ప్రధానిగా మీ పూర్తి సహకారం, మార్గదర్శకత్వాన్ని నేను అభ్యర్థిస్తున్నా' అని పేర్కొన్నారు.

## అమెరికాను చూసి ప్రపంచం నవ్వుతోంది




(మొదటి తరువాయి)

అమెరికా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తానని, హింసాత్మక నేరాలను ఎదుర్కొంటానని, దక్షిణ సరిహద్దు ద్వారా సాగే అక్రమ వలసలను అణిచివేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. 'ప్రతిదీ ఉత్తమంగా ఉండాలి," అని అతను చెప్పాడు. "మనం అత్యుత్తమ పాఠశాలలను కలిగి ఉండాలి. మనకు బలమైన సరిహద్దులు ఉండాలి. చెడ్డ వ్యక్తులు వచ్చి మమ్మల్ని బాధపెట్టడం మాకు ఇష్టం లేదు. మళ్లీ వస్తువులను నిర్మించే, విషయాలను మెరుగుపరిచే, మరోసారి నక్షత్రాలను లక్ష్యంగా చేసుకునే దేశానికి మీరు అర్హులు. మరోసారి మీరు పోయిన గౌరవాన్ని తిరిగి పొందుతారు. మేము నాలుగేండ్ల క్రితం గౌరవాన్ని పొందాలనుకుంటున్నాం" అని అతను చెప్పాడు. ప్రపంచం మొత్తం మనల్ని గౌరవించింది. వారు మనల్ని గౌరవించారు. ఎప్పుడూ గౌరవించని దానికంటే ఎక్కువగా గౌరవించారు. ఇప్పుడు వారు మనల్ని చూసి నవ్వుతున్నారు.

## మసీదుపై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

(మొదటి తరువాయి)

వందలాది మంది ఆశ్రయం పొందుతున్నారని గాజా పౌర రక్షణ సంస్థ ప్రతినిధి మహముద్ బస్సాల్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ దళాలు బాంబులతో మసీదుపై దాడి చేశాయని, ఈ దాష్టీక దాడిలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా, ఈ దాడిని ఎప్పటిలాగే ఇజ్రాయిల్ నిస్సింగ్గగా సమర్థించుకుంది. ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహిస్తున్నారని, అందుకనే తాము దాడులకు పాల్పడ్డామని పేర్కొంది. ఈ మేరకు ఇజ్రాయిల్ సైన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. డెయిర్ అల్ %-% బలాహ్ ప్రాంతంలో గతంలో షుహాద్ అల్-అక్సా మసీదుగా ఉన్న నిర్మాణంలో హమాస్ ఉగ్రవాదులు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహిస్తున్నారని, వాకె లక్ష్యంగా దాడి జరిపినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ నరమేధానికి ఈ నెల 7తో ఏడాది పూర్తి అవుతుంది. గాజాలో పాలస్తీనా పౌరులను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానవీయ దాడులకు ప్రతిదాడిగా అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయిల్‌పై బాంబుల వర్షం కురిపించింది.

## దేశానికి ఆదర్శంగా కొత్త రెవిన్యూ చట్టం

(మొదటి తరువాయి)

వ్యవస్థను ప్రక్షాళన చేసి సామాన్యునికి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కొత్త రెవెన్యూ చట్టం రాకముందే ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమిస్తామని చెప్పారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామనీ, అక్కడ ఎదురయ్యే సమస్యలను పరిగణనలోకి తీసుకుని కొత్త చట్టాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. ధరణి పోర్టల్, ఆర్వోఆర్ చట్టం-2020 వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ఒక్క తిరుమలగిరి మండలంలో 4,380 ఎకరాల్లో సర్వే నిర్వహిస్తే 1,300 ఎకరాల్లో మోఖా మీద లేని వారికి పాసు బుక్కులు ఉన్నాయనే విషయం బహిర్గతమయిందని వివరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఏ మాత్రం రాజీ పడొద్దని వారికి సూచించారు. వాటి పరిరక్షణ కోసం రికార్డుల డిజిటలైజేషన్ చేపట్టనున్నట్టు వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగులకు సంబంధించి జాబ్ చార్ట్ రూపొందించాలనీ, ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరించనున్నట్టు తెలిపారు. 33 జిల్లాల్లోని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సృష్టిస్తామని పేర్కొన్నారు.

## మీ రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

(మొదటి తరువాయి)

అరవింద్ కేజ్రీవాల్ సవాలు విసిరారు. అలా చేస్తే ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ తరఫున ప్రచారం చేస్తానని చెప్పారు. జార?ండ్, మహారాష్ట్రలతో పాటే నవంబరులో ఢిల్లీ శాసనసభకు కూడా ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు ఎన్నికలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఆదివారం నిర్వహించిన 'జనతా కీ అదాలత్' కార్యక్రమంలో కేజ్రీవాల్ ప్రసంగిస్తూ రాష్ట్రాలలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీ ఓటమి తప్పదని అన్నారు. 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలంటే ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగం' అని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు త్వరలోనే కుప్పకూలుతాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయని తెలిపారు. తమ ప్రభుత్వం విద్యుత్, నీరు, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు పుణ్యక్షేత్రాల సందర్శన, ఆరోగ్య రక్షణ, విద వంటి ఆరు ఉచిత సేవలు అందించిందని చెప్పారు. ప్రజలు పొరబాటున బీజేపీకి ఓటేస్తే ఈ ఆరు ప్రయోజనాలూ కోల్పోతారని హెచ్చరించారు.

## పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి నాంది

(మొదటి తరువాయి)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గోవా-సికింద్రాబాద్ రైలును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి గోవాకు డైరెక్టుగా రైలు నడపాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరగానే అంగీకరించారని తెలిపారు. 20 గంటలపాటు సాగే ఈ ప్రయాణం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, గోవా రాష్ట్రాల మధ్య పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి మరింత దోహదపడుతుందన్నారు. ఈ బైవీక్లీ రైలు బుధ, శు క్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హొస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ.. వాస్కోడగామా చేరుకుం టుందని వివరించారు. ప్రతి గురు, శనివారాల్లో వాస్కోడిగామా నుంచి తిరుగు ప్రయాణం అవుతుందని చెప్పారు. తెలంగాణలో పదేండ్లలో కొత్త రైల్వే లైన్లు, విద్యుదీకరణ, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు చాలా వరకు పూర్త య్యాయనీ, దక్షిణమధ్య రైల్వే రీజియన్లో దాదాపుగా ఎలక్ట్రిఫికేషన్ (విద్యుదీకరణ) పూర్తయిందని వివరించారు. సికింద్రాబాద్ (రూ.715 కోట్లు), కాచిగూడ (రూ.425 కోట్లు), నాంపల్లి (రూ.429 కోట్లు) స్టేషన్ల ఆధునీకరణ, అత్యాధునిక వసతులతో చర్లపల్లి టర్మినల్(రూ. 415 కోట్లు) అభివృద్ధి చేశామని వివరించారు. ఢిల్లీ తర్వాత అత్యధిక వందేభారత్ రైళ్లు సికింద్రాబాద్ నుంచే నడుస్తున్నాయనీ, అవన్నీ వంద శాతం ఆక్యుపెన్సీ కలిగి ఉన్నాయని చెప్పారు. మూడోసారి మోడీ ప్రధాని కాగానే వంద రోజుల్లో రూ. 4,109 కోట్ల అంచనా వ్యయంతో భద్రాచలం-మల్కాన్‌గిరి మధ్య 173 కి.మీ.ల ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేశామని తెలిపారు. జహీరాబాద్ లో రూ. 2,361 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణానికి పచ్చజెండా ఊపిందన్నారు. హైదరాబాద్-నాగ్‌పూర్ మధ్య రూ.6,661 కోట్లతో జాతీయ రహదారుల అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

## కాంగ్రెస్ కట్టిన శ్రీరామ్ సాగర్

# యల్లంపల్లి ప్రాజెక్ట్ వల్లనే ఆలేరు కు గోదావరి జలాలు

**-రాజాపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టుల వల్లనే ఆలేరు నియోజకవర్గం గోదావరి నీళ్లు వస్తున్నాయని యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు ఇంజ నరేష్ అన్నారు. ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు ఒక కళ అని కెసిఆర్ హయాంలో తాగునీరుకు సాగునీరుకు ఏనాడు నోచుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ఆలేరు నియోజకవర్గం శ్రీరామ్ సాగర్ బెల్లంపల్లి ప్రాజెక్టుల నుండి గంధ మల్లకు తపాస్ పల్లి ప్రాజెక్ట్ కు గోదావరి జలాలు వస్తున్నాయని యాదగిరిగుట్ట రాజాపేట ఆలేరు మండలాలు సస్యశ్యామలం అవుతాయని చెరువులు కుంటలు నీటితో కళకళలాడుతున్నాయని అన్నారు. నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలం సస్యశ్యామలం అవుతున్నాయని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రమ ఫలితంగానే ఆలేరు నియోజకవర్గానికి తాగునీరు సాగు నీరు వస్తున్నాయని కుంటలు ,చెరువులు గోదావరి జలాలతో కళకళలాడుతున్నాయ ని ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఇంజ నరేష్ అన్నారు. కావాలనే బూడిద బిక్షమయ్య గౌడ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పేరు. నిజం ప్రజలకు తెలుసు అని (టి)బీఆర్ఎస్ హయాంలో చేయలేనిది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేసినందుకు ఓర్వలేక ఇలాంటి అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఇంజ నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు నెమల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్, ఓబీసీ అధ్యక్షులు బొంతు సుధాకర్, కళ్లెం పాడు ,ఇంజ శ్రీరాములు, బైర పాండు, యూత్ కాంగ్రెస్ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఇంజ రాజు, శాగ నవీన్,ఇంజ చీంటు, ఇంజ బబ్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## సుర్పంగా ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పట్టణ అధ్యక్షురాలు గుండు జ్యోతి



**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట గుండ్ల పంల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన సుర్పంగా ఎల్లయ్య కుటుంబానికి పరామర్శించి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం 5 కిలోల నూనె క్యాన్ ను ఆర్థిక సాయం అందించిన యాదగిరిగుట్ట టౌన్ మహిళ అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌకుంట్ల బాల్ రెడ్డి, యాదవ నగర్ బాలయ్య, గుండ్లపల్లి లింగం, గుండు నవీన్, గ్రామ పెద్దలు గ్యాద పాక బాల నరసింహ, చంద్రయ్య చారి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు.





**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**
ఈ నెల 3 వ తారీకున జనగామ జిల్లా ధర్మకంచ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. అందులో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు టీ. చరణ్ 600 మీటర్ల పరుగు పందెంలోమొదటిబహుమతి,యం.లావణ్య 400 మీటర్లు పరుగు పందెంలో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇద్దరూ రేపటి నుండి జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ లో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది . వీరిని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీకాంత్, పీఈటీలు బి రాజు, ఏ శ్రీనాథ్, అలాగే ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి...

**-క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బొట్టు రమేష్...**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని బొట్టు రమేష్ తెలిపారు. ఆదివారం నాడు కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బొట్టు రమేష్ క్రికెట్ ఆడి సందడి చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ..క్రిడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. క్రిడలలో గెలుపు ఓటములుసహజమని,గెలుపును స్పూర్తిగా తీసుకుని క్రీడలలోముందుకువెళ్లాలన్నారు. అలాగే క్రీడలను నిర్వహించే నిర్వాహకులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,జూకంటి కుమార్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు....

## అభయాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం బైపాస్ వై జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి గుడి కోసం జటావత్ రాము, మాదాసు హనుమయ్య, గోలి యాదగిరి స్వచ్ఛందంగా ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. వీరు మిర్యాలగూడ పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగంలో శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్ ద్వారా అనేక మంది సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను నిజం చేసినవారు. ఈ సందర్భంగా గుడి కమిటీ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, "దాతలపై హనుమాన్ కృప ఎప్పటికీ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సైదిడ్డి,ఉదయ భాస్కర్ టి ఎన్ బి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## రామప్ప కళాశాల డైరెక్టర్ కు జాతీయ ప్రతిభా పురస్కారం అవార్డు.



**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ:**
రామప్ప జూనియర్ కళాశాల కరస్పాండెంట్,సెక్రటరీ ఐలీ కర్ణాకర్ ను2024 సంవత్సరానికి గాను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఎస్ పి ఎల్ టి ఓ ( దక్షిణ రాష్ట్రాల ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ )గౌరవాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కర్నాకర్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభా వంతులైన వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిలో తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, విద్యారంగంలో వినూత్న రీతిలో కృషి చేస్తున్నందుకు గాను,సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటున్నందుకు ఈ సత్కారం అందుకొని ఉన్నానని మీడియాకు తెలిపారు. ఈనెల 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం,15వ తేదీన భారత మాజీ రాష్ట్రపతి,మిస్సైల్ కింగ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లో జయంతినీ పురస్కరించుకొని 20వ తేదీన గుంటూరులో జరిగే కార్యక్రమంలో నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డును అందుకుంటున్నట్లు తెలిపారు. ఐలి కరుణాకర్ గౌడ్ బ్రిటన్ (లండన్ )లో ఉన్నత విద్య ను పూర్తి చేసుకుని సామాజిక ఉద్యోగం(సోషల్ వర్కర్)గా చేస్తున్న సమయంలోనే అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు సోషల్ వర్క్ అవార్డు అందుకున్నారు. 2016 నుండి వందలాది మంది విద్యార్థులను కేవలం ఇంటర్మీడియట్ విద్యార్హతతో వివిధ శాఖలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే కాకుండా,వాళ్ళ సర్వతో ముఖోభావృద్ధికి తోడ్పటుఅందిస్తానని తెలిపారు. ఈ సందర్బంగా అవార్డు గ్రహీత కర్నాకర్ కురామప్ప కళాశాల చైర్మన్ తేజస్విని,ఉపాధ్యాయ సిబ్బంది,టిపిటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునీల్ కుమార్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి పాలాభిషేకం చేసిన పెద్దవాగు పరివాహక అన్నదాతలు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
ఇటీవల గందమల్ల రిజర్వాయర్ నుండి ఆలేరు పెద్దవాగుకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య నీళ్లు విడుదల చేయడంతో పెద్దవాగు పరివాహక పల్లెపహాడ్ అన్నదాతలు ఆనందంతో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య చిత్ర పటానికి పాలాభిషేఖం నిర్వహించారు. గత పాలకుల పనితీరు ఎట్లుంది అంటే దున్నపోతు ఈనిందంటే దొడ్ల కట్టలె అన్న సామెతగా ఉంది. ఆనాడు మనకు రావాల్సిన నీళ్లు తపాస్పెల్లి నుండి సిద్దిపేటకు అప్పటి మంత్రి హరీష్ రావు తీసుకపోతుంటే అప్పటి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తపాస్పెల్లికి పోయి మా నీళు మాకు కావాలి అంటే అప్పటి పాలకులు ఎవరు పట్టించుకోలేదు. అదే విధంగా నవాబ్ పేట రిజర్వాయర్ నుండి అనాటి పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్ రావు నీళు మలుపుకు పోతుంటే ఇక్కడ ఉన్న టిఆర్ఎస్ నాయకులు కూడా ఏ ఒక్కరు పట్టించుకోలేదు. అప్పటి ప్రభుత్వ మంత్రులను అడిగే దమ్ము ధైర్యము ఈ టిఆర్ఎస్ నాయకులకు లేదు. కానీ ఆలేరు ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రభుత్వ విప్ మన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న మంత్రులను ఒప్పించి మెప్పించి గంగమ్మను పరుగులు పెట్టిస్తుంటే ఇది చూసి ఓర్వలేక కొంతమంది టి ఆర్ ఎస్ నాయకులు తట్టుకోలేక మనం చేయలేని పని కాంగ్రెస్ పార్టీ చేస్తుందని టి ఆర్ ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజలు టిఆర్ఎస్ నాయకుల మాటలను గమనించాలి అంటున్న ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ ఓబీసీ సేల్ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య.

## డిప్యూటీ సీఎంని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పాగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఆలేరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందుతున్న పథకాలు, అభివృద్ధి పనులు,నియోజకవర్గనికి నలుమూలల వస్తున్న గోదావరి జలాల అంశాలను చర్చించారు.

## ఈటల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు


**-పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటెల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మండిపడ్డారు నగరంలోని 14 వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో నియంతలు శాడిస్టులు,సైకోలు ఎవరో దేశ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. 25 రోజుల్లో 18 వేలకోట్ల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని సైకో అంటే అన్నం పెట్టే రైతులను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు పట్టం కడుతున్న మోదీని ఏమని పిలవాలో ఈటెల రాజేందర్ చెప్పాలన్నారు. గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్ లో ఇండ్లు కోల్పోయిన 1000 కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా బిజెపి సర్కార్ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్ చౌకబారు విమర్శలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని అడుప మహేష్ హితువు పలికారు.

## శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ పడాల శ్రీనివాస్**







**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక వైయస్సార్ గార్డెన్ లో శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో ఘనంగా 2024 ఫ్రేషర్స్ పార్టీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ మరియు డైరెక్టర్ గడ్డం సోమ్ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యం ఎంచుకొని వాటిని సాధించాలని అన్నారు. క్రమశిక్షణతో చదివి కళాశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో జేఈఈ నీట్ మరియు ఐపీఈలో తమ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి విద్యార్థిని విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

## 2003-2004 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### -ఘనంగా నిర్వహించుకున్న పూర్వ విద్యార్థులు




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కూరెళ్ళ చుట్టుప్రక్కల గ్రామాలైన తుక్కాపురం , పనక బండ, రాఘవాపురం, పాలడుగు, నర్సపురం, పుల్లాయగూడెం, రాగి బావి, తదితర గ్రామాల నుండి ఈ యొక్క బ్యాచ్ లో మొత్తం 114 మంది విద్యార్థులతో పాఠశాలలో అతిపెద్ద బ్యాచ్ గా నెలకొంది. ఈ సందర్భంగా కూరెళ్ళ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగిందని కార్య నిర్వాకులు భాష బోయిన నరేష్, ఈధుల కంటి మహేందర్ రెడ్డి, అష్రఫ్ అలీ, కన్నెబోయిన మచ్చగిరి, కోట శ్రీనివాస్, తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు కుంభం లక్ష్మి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు నగేష్ , సైదిరెడ్డి , మల్లేశం, బ్రహ్మం,శర్మ , రఫీక్, కృష్ణయ్య, తదితరులతో పాటుగా 2003-2004 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బూడిద బిక్షమయ్య గౌడ్ విడియోలోని మాటలు అవాస్తవం

**-ఖండించిన గుండాల మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి**

**-ఆలేరు నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు ఓడించి ఇంటికి పంపినా నీలో మార్పు రాలేదా**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బీక్షమయ్య గౌడ్ అనే వ్యక్తి కాళేశ్వరం ద్వారా ఆలేరు నియోజక వర్గానికి సాగు నిరూ వస్తున్నాయని ఒక వీడియో మాట్లాడి గ్రూపుల్లో పెట్టడం జరిగింది.అట్టి విషయాన్ని గుండాల మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నాం. అయ్యా! బిక్షమయ్య పామ్ హౌస్ లా పండుకునే కెసిఆర్ ను పగిలి పోయినా కాళేశ్వరాన్ని పొగుడుతున్నవంటే నీ మతి భ్రమించి పిచ్చి కూతలు కూస్తున్నవని ఆలేరు నియోజక వర్గ ప్రజలకు మరియు మా గుండాల మండల ప్రజలకు అర్థమవుతున్నది. నేను కూడా రాజకీయాలలో ఉన్నా అనీ చెప్పుతూ నువ్వు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై మాట్లాతున్నావు వారిపై మాట్లాడే అర్హత నీకు లేదు. రాజకీయాలకు నువ్వు పనికి రావు అని ఆలేరు నియోజక వర్గ ప్రజలు నిన్ను రెండు సార్లు ఓడించి నిన్ను ఇంటికి పంపినా అయినా నీకు బుద్ధి రాలేదు. కాళేశ్వరం లక్ష యాభై వేల కోట్లతో కెసిఆర్ నిర్మిస్తే మూడు సంవత్సరాలకే అది పగిలి పోయినా పగుళ్లు, కుంగిపోయిన పిల్లర్లు,నీ కండ్లకు కనపడుతాలేవా, కాళేశ్వరం నుంచి ఆలేరుకు నీళ్లు వస్తున్నాయనీ అబద్ధపు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావ్ , టీఆర్ఎస్ ప్రభుత్వంలో తపాస్ పల్లి నుండి రాజాపేట మండలానికి నీళ్లు ఇవ్వకుండా హరీష్ రావు సిద్దిపేటకు నీళ్లు తరలించుకపోయినప్పుడు ఆలేరు నియోజక వర్గంలోని మీ టీఆర్ఎస్ నాయకులే హారతులు పట్టినారు. అప్పుడు నువ్వు వేరే దేశంలో ఉన్నావా ? నీ హాయమలో గానీ టీఆర్ఎస్ ప్రభుత్వం హాయమలో గానీ గంధమల్ల చెరువులోనికి నీళ్లు తీసుకొని రావడానికి మీకు ఎందుకు చేతకాలేదు.ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పెద్దలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అపర భగీరథుడులా ప్రభుత్వాన్ని మరియు మంత్రులను ఒప్పించి గంధమల్ల రిజర్వాయర్ నింపి దాని ద్వారా ఆలేరు నియోజక వర్గంలోనీ చెరువులు అన్ని నింపుతూ ఆలేరు బిక్కేరు వాగులో నీళ్ళు వదిలినందున ఆలేరు, మోటకొండూరు, ఆత్మకూరు(ఎం), గుండాల మరియు మోత్కూరు మండలాల రైతులకు నీళ్ళు అందించడం ద్వారా రైతుల కండ్లలలో ఆనందం కనిపిస్తున్నది. టీఆర్ఎస్ ప్రభుత్వంలో దయాకర్ రావుకు భయపడి నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి సాగు నీరు అందించలేక పోయినారు. ఈ రోజు మా ఎమ్మెల్యే చోరవతో ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ కు సాగునీరు తీసుకొని వచ్చి గుండాల మండలంలోని చెరువులు నింపుతున్నారు. నీ స్వంత గ్రామమైన పారుపల్లిలోని భిక్కేరు వాగులోనీ చెక్ డ్యాం వద్ద నీళ్ళు పరవళ్ళు తొక్కుతుక్కుతున్నాయి వస్తా కొండూర్, బండ కొత్తపల్లి వరకు పారుతున్నాయి. రేపు మధ్యాహ్నం 3.00గంటల వరకు నీ స్వంత గ్రామమైన బిక్కెరు వాగులోని చెక్ డ్యాం వద్ద మా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాయకత్వములో పూజలు నిర్వహించడం జరుగుతుంది. నీకు దమ్మూ ధైర్యం ఉంటే నువ్వు అక్కడికి వస్తే నువ్వు మాట్లాడిన మాటలకు రైతులే సమాధానం చెప్పుతారు అని గుండాల మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి పత్రికలవారికీ వీడుదలచేసిన ఒక్క ప్రకటనలో తెలిపారు.

# మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపడమే లక్ష్యం





**తరంగాలు/ సంగెం :** మత్స్యకారుల కుటుంబాలలో వెలుగును నింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండలం ఏల్గూర్ రంగంపేట చెరువులో ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతుందని అన్నారు.ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నదని అన్నారు.దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తుందని అన్నారు.అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు.మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో,కుంటలలో చేపల పెంపకం చేయాలని,పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.చేపల వేట కోసం వెళ్లి మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, తహశీల్దార్ రాజ్ కుమార్,ఎంపీఓ కొమురయ్య,వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు,పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి జనగాం రమేష్, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు,మాజీ సర్పంచులు విలాసాగరం వెంకటేశ్వర్లు, ఇండ్ల రవి, కిషోర్,నాయకులు దండ నరేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### -ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదానం చేసిన చిలువేరు సమ్మి గౌడ్





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు Dr.మురళీనాయక్ దజన్మదిన వేడుకల్లో భాగంగా కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మెల్యే మురళి నాయక్ కు గారికి గజమాల వేసి శాలువాతో సత్కరించి,ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని,వారు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన పదవులను అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మురళి నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలోఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్ గౌడ్, భాను,పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్ . సాయి తదితరులు పాల్గొన్నారు

# హామీలు అమలు కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దాని కోసం గ్రామ స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని గణేష్ నగర్, ప్రకాష్ నగర్, రవీంద్ర నగర్, శాఖల మహా సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేషకులకు దోచిపెడుతున్నాడని ఆరోపించారు మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల పట్ల ప్రజల ఆదరణ చూపుతున్నారని ఇటీవల శ్రీలంక ఎన్నికల్లో అది రుజువైందన్నారు. ప్రపంచ మానవాళికి కమ్యూనిస్టు సిద్ధాంతమే మార్గదర్శకమని చెప్పారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని కోరారు. ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలకు సిద్ధం కావాలన్నారు. అంతకుముందు గత మూడు సంవత్సరాలుగా చేసిన ప్రజా ఉద్యమాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. గణేష్ నగర్ లింగయ్య, ప్రకాష్ నగర్ కార్యదర్శి గా నిరంజన్, రవీంద్ర నగర్ కార్యదర్శిగా కోటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, ఆయూబ్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు దేశిరం నాయక్,సాంబ నాయక్, ముడవత్ రాము, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుష చిత్ర పటానికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



**తరంగాలు/నల్లబెల్లి:** నల్లబెల్లి గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ చీకటి భాస్కర్ కూతురు అనుష ఇటీవల మృతి చెందింది.ఆదివారం తన దశ దిన కర్మ కార్య క్రమానికి బీఆర్ఎస్ మండల నాయకులు హాజరై అనుష చిత్ర పటానికి నివాళు లుర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి,పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్,మాజీ ఎంపిపి కక్కేర్ల శ్రీనువాస్,గౌడ్ సట్ల శ్రీనువాస్ గౌడ్,రెలకుంట మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగం పెల్లి కిరణ్,పాండవుల రాంబాబు,బూర కృష్ణ గౌడ్, గంగరపు అఖిల్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పట్ల గాని ప్రభుత్వం పట్ల గాని ఇష్టరీతిగా మాట్లాడితే సహించేది లేదు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
గందమల్ల నీటి విడుదలపై మాజీ బిఆర్ఎస్ ఎంఎల్ఏ లు మాట్లాడడంపై యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎం ఎల్ ఏ బిక్షమయ్య గౌడ్ కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ ఉంచితే ప్రాజెక్టుకు ప్రమాదం ఉందని డ్యాం సేఫ్టీ నిపుణుల సూచన మేరకు కాళేశ్వరం ప్రాజెక్టులో నీరు నిలువ లేకుండా విడుదల చేయడం జరిగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించినటువంటి ప్రాజెక్టుల ద్వారా వచ్చిన నీటిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రభుత్వాన్ని ఒప్పించి ఆలేరు నియోజకవర్గానికి తపాస్ పల్లి నుండి మరియు మల్లన్న సాగర్ మరియు నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి ఆలేరు నియోజకవర్గంలో నీటిని పారిస్తుంటే బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించి పిచ్చి లేసి నాలుగు గోడల మధ్య తమ ఉనికిని కాపాడుకోవడం కోసం కేసీఆర్, కేటీఆర్ ల మెప్పు కోసం మాట్లాడుతున్నారన్నారు. నువ్వు ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత తపాస్ పల్లి రిజర్వాయర్ దగ్గరికి వెళ్లి అగ్గిపెట్టే హరీష్ రావు నీళ్లు



దొంగతనంగా తీసుకుపోయిన దాన్ని పరిశీలించిన సంగతి మర్చిపోయినావా కాలేశ్వరాన్ని సందర్శించినది కూడా మర్చిపోయినావా నీవు కూడా వాస్తవాలు మాట్లాడకుండా దొంగల గుంపులో చేరి వాళ్లకు వత్తాసు పలకడం మంచిది కాదు. ఎవరు మంచి పని చేసినా దానిని హర్షించాలి కానీ ఆలేరు నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత ఇలా మాట్లాడితే బాగుండేదేమో కాని ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. లేని పక్షంలో ఏ చర్చ కైనా సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు కందడి దశరథ రెడ్డి, తండ శ్రీశైలం , బాషబోయిన పాపయ్య యాదవ్, ఎలగందుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు/పర్వతగిరి:**
లవరంగల్ జిల్లా,పర్వతగిరి మండలంలో జిల్లాపరిషత్ సెకండరీపాఠశాల 2014- 2015 పదవ తరగతి బ్యాచ్ పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలోపూర్వ విద్యార్థిని,విద్యార్థులు అధిక సంఖ్యలో సుమారు 40 మందిపాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి వారి యొక్క పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూస్కూల్ పిల్లల్లాగా మారిపోయారు. విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకున్నారు. ఆటలు పాటలతో అలరించారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. స్నేహితులకు ఆపదలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరు ఆత్మీయ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు బొట్ల శ్రావణ్, లోకేష్, మొగిలి,ఎండి హైమద్ భాషా,జుబేద్,హరీష్,రాజు, మధు,భరత్,శ్రావణ్,మానస, అభేద,మంజుల, దివ్య,సంధ్య,జ్యోతి,శిరీష, అనూషా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# దేవి శరన్నవరాత్రుల సందర్భంగా చీరలు పంపిణీ

**-శ్రీసాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీసాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ చీరలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా చీరల దాత , శ్రీసాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలకు దేవి శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుకున్నారు. దేవి శరన్నవరాత్రులలో ఎవరైతే భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారికి సకల సంపదలు,సంపూర్ణ ఆరోగ్య,శక్తి లభిస్తాయని అన్నారు. అమ్మ వారి కృపకి అందరూ పాత్రులు కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ అమ్మ వారిని దర్శనం చేసుకొని ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా లక్కీ డ్రా పెట్టామని లక్కీ డ్రాలో పేర్లు వచ్చిన వారికి శ్రీసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశామని తెలిపారు . ఈ కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుండేగాని ఐలయ్య గౌడ్, సత్యనారాయణ,శ్రీలత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ విప్ బీర్ల నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందచేత



**తరంగాలు, ఆలేరు, ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. మోట కొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుళబోయిని జాన్సీ, టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మాజీ ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఎలినినేటి జంగా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్, లబ్ధిదారులు బుగ్గ సిద్ధార్థ, వస్పురి బీరయ్యలకి చెక్కులను అందజేశారు.

# ఎల్లయ్య భౌతిక దేహానికి నివాళులర్పించిన...

**-మాజీ మార్కెట్ చైర్మన్,మాజీ సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన ఇరుకు ఎల్లయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ చైర్మన్,మాజీ సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి ఎల్లయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ తో పాటు పంతిని మాజీ సర్పంచ్ బరిగల సదానందం,మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ సోఫీ, మాజీ ఉపసర్పంచ్ కట్ట మహేష్,గ్రామ పెద్దలు కుమారస్వామి,మహేందర్, కొండ్రాతి యాదగిరి, తాటికాయల రాజు,తీగల రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆశ్రమంలో బతుకమ్మ దసరా సంబరాలు






**-కల్మష మెరుగని పిల్లలతో జరుపుకోవడం సంతోషంగా ఉంది డాక్టర్ అనితా రెడ్డి..**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
కాజీపేటలోని బన్ను మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆశ్రమ నిర్వహకులు కిరణ్ కుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, కర్పొరేటర్ మానస ముఖ్య అతిథులుగా హాజరై మానసిక దివ్యాంగులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్ర పండుగ అని,తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన ఆత్మ గౌరవాన్ని పెంచేలా సాగుతాయని,అందుకే వివిధ దేశాలలో సైతం అనుకరించి జరుపుకుంటారని తెలిపారు. ప్రతి పండుగలో దేవుని పూలతో అలంకరిస్తారని ఒక్క బతుకమ్మ పండుగ మాత్రమే ప్రకృతిలోని పూలను అమ్మవారిగా కొలుస్తారని అది ఈ పండుగ గొప్పతనం అని అన్నారు. తొమ్మిది రోజులు సాగే ఈ పండుగ మహిళలకు ఎంతో ప్రీతి కరం అని,పూల జాతరని తలపిస్తుందని, పసుపు గౌరమ్మ అందరి పసుపు కుంకుమలను కాపాడుతుందని తెలంగాణా మహిళల నమ్మకమని అన్నారు. ఇలాంటి గొప్ప పండుగను ఎలాంటి కల్మష మెరుగని పిల్లలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి,మానస, రాంప్రసాద్,సరిత చరణ్, కిరణ్ కుమారి,టీచర్స్ ,పిల్లలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అనితా రెడ్డి
అనురాగ్ సొసైటీ చైర్మన్
కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు

**-నేత్రదానం, అవయవదానంపై అవగాహన కల్పించిన మాశెట్టి శ్రీనివాస్**






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
దామరచర్ల మండల కేంద్రంలో వాసవి క్లబ్ నిర్వహించిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో ప్రముఖ డైమండ్ ఐ బ్యాంకు చైర్మన్ మాశెట్టి (డైమండ్) శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు నేత్రదానం, రక్తదానం, అవయవ దానం వంటి మహత్తర సేవలపై అవగాహన కల్పిస్తూ ముఖ్య వ్యాఖ్యలు చేశారు. నేత్రదానం చేస్తే ఇద్దరికి చూపుని ప్రసాదించవచ్చు, అని మాశెట్టి శ్రీనివాస్ వివరించారు. మనం చేసే నేత్రదానం ద్వారా చూడలేని వారి కళ్లలో వెలుగుని నింపే అవకాశం ఉంది. ఇది మనం తరం తరాలకు అందించే గొప్ప పుణ్యం. అలాగే అవయవదానం ద్వారా మన మరణానంతరం కూడా ఎవరికో జీవం ఇచ్చే సదావకాశం లభిస్తుంది, అని ఆయన అన్నారు. నేత్రదానం, అవయవదానం ద్వారా సమాజానికి జరిగే ప్రయోజనాలు, భవిష్యత్ తరాలకు అది ఇచ్చే ప్రాముఖ్యతను ఆయన విపులంగా వివరించారు. అవయవదానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం ఇచ్చినట్లే. ఇది ఒక నిఖార్సైన సేవ, అని శ్రీనివాస్ చెప్పారు. మాశెట్టి శ్రీనివాస్ సదా ప్రజలకు ఈ సదుద్దేశ సేవలకు సంబంధించిన సందేశాన్ని అందిస్తూ, వీటిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కొండా సురేఖకి బీసీ సమాజమంతా అండగా ఉంటుంది

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మంత్రి కొండా సురేఖ తాను అన్న మాటలను, జరిగిన పొరపాటును తెలుసుకొని ఆ మాటలను ఉపసంహరించుకొని, విచారం వ్యక్తం చేసిన తర్వాత కూడా చర్చ కొనసాగించడం అనవసరమని, అయినా కొంతమంది సినిమా పరిశ్రమకు చెందిన వారు ఇదే విశయాన్ని రాద్దాంతం చేస్తు అమెపై ఎదురు దాడికి దిగడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా సురేఖ వ్యాఖ్యలను వెనక్కి తీసకోవాలని అక్కినేని నాగార్జున ఫ్యామిలీ కోరిన వెంటనే మంత్రి స్పందించి తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంరించుకుంటున్నట్లు పత్రికా, మీడియా ఎదురుగానే చెప్పారని గుర్తు చేశారు. బీసీల బిడ్డ మహిళా మంత్రి కొండా సురేఖను ఏదో ఒక ప్రభుత్వ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు నూలు పోగుతో చేసిన కండువా కప్పితే సోషల్ మీడియాలో అత్యంత హీనంగా ట్రోల్ చేసినప్పుడు ఒక్కడు స్పందించని,మాట్లాడని సినీ లోకం అగ్రకుల హీరోకు మద్దతుగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక బహుజన మంత్రి కొండా సురేఖ ఏడుపు సినీ పరిశ్రమకు వినిపించలేదా అని ప్రశ్నిస్తున్నాం.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# లంబాడి లైవ్ ఐక్యవేదిక హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా అజ్మీర వెంకటేష్ నాయక్

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
హనుమకొండ జిల్లా రెండోవ డివిజన్ గుండ్ల సింగారం బంజారా కాలనీకి చెందిన అజ్మీర వెంకటేష్ నాయక్ ను లంబాడి లైవ్ ఐక్యవేదిక హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది.ఆదివారం హనుమకొండ జిల్లాలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అజ్మీర వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో డిస్టిక్ కో ఆర్డినేటర్ గా నియమించడం మరింత బాధ్యత పెరిగింది అన్నారు. మా బంజారా ముద్దుబిడ్డలకు ఎలాంటి సమస్య ఉన్న ముందుండి పరిష్కారం చేస్తానని,సంఘం ఆదేశాల మేరకు లంబాడి లైవ్ ఐక్యవేదిక అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.నా ఎన్నికకు సహకరించిన లంబాడి లైవ్ ఐక్యవేదిక వ్యవస్థాపకులు డాక్టర్ రాజకుమార్ జాదవ్ కు,లైవ్ స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ గుగులోత్ రమేష్ నాయక్ కు, వరంగల్ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ కు,రవీందర్ నాయక్ కు,మోహన్ నాయక్ కు,తిరుపతి నాయక్కు,స్టేట్ నాయకులు,జిల్లా నాయకులు, మండల నాయకులతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.




## గందే శ్రీనివాస్ గుప్తాను సన్మానించిన...

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డా.భానోతు సారంగపాణి...**



**తరంగాలు/నల్లబెల్లి:**
వరంగల్ జిల్లాలో జిల్లా ఆర్య వైశ్యా మహాసభ లో వరంగల్ జిల్లా ఆర్య వైశ్యా సంఘం కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గందే శ్రీనివాస్ గుప్తాను నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్,ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్,క్లస్టర్ ఇన్చార్జి లు ఇంగ్లీ శివాజీ,మామిల్ల మోహన్ రెడ్డి, న్యుటెంకి సూరయ్య,ఇంగ్లీ రవి, సొసైటి డైరక్టర్ మంద రాజి రెడ్డి,కారుకూరి శ్రీనువాస్, మెరుగు రాజ శేఖర్,గన్నరపు అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు గెదె మృతి...

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
పిడుగుపాటుకు ఓ గెదె మృత్యువాత పడిన ఘటన కేసముద్రం మండలం క్యాంపు తండా గ్రామ పంచాయతిలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..క్యాంప్ తండాకు చెందిన ధరంసోత్ రామచంద్రు అనే రైతు తనకు వున్న గెదెను చెట్టుకు కట్టేసి ఉంచాడు.ఈ క్రమంలో ఈదురు గాలులు ఉరుముల మెరుపులతో కూడిన వర్షం నమోదైంది.దింతో ఒకే సారి పిడుగు పాటుకు గురై గెదె అక్కడి కక్కడే మృతి చెందింది. రైతు రామచంద్రు వ్యవసాయ మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. సుమారు రూ.40 వేల విలువ గల గెదె మృతి చెందడంతో తాను జీవనోపాధి కోల్పోయానని రైతు రామచంద్రు కుటుంభ సభ్యులు బోరున విలిపించారు.వ్యవసాయమే అధారంగా బ్రతుకుతున్న తనకు ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు....



## దేవి నవరాత్రుల పూజల్లో కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీఆర్ వెంచర్, బాచుపల్లి విలేజ్ లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,పద్మారావు, ఎన్.ఎమ్.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జి. అశోక్, జి.నవీన్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం, హరి వర్ధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ పుట్టినరోజు వేడుకలు.




**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన సందర్భంగా పొట్టి శ్రీరాములు సెంటర్ పండగ వాతావరణాన్ని నింపుకుంది.పటాసులు కాలుస్తూ ఎమ్మెల్యే స్వాగతం పలికారు.ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్యం మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా గూడూరులో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి సమయం లేనందువలన పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న వేదిక దగ్గర ఎదురుచూస్తున్న కార్యకర్తలకు సీనియర్ నాయకులకు అభిమానం చేసుకుంటూ గూడూరుకు అర్జెంటుగా వెళ్లారు.పరిస్థితులను అర్థం చేసుకొని మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పీసీసీ సభ్యుడు దస్రు నాయక్ నాయక్ కేక్ ను కట్ చేశారు.టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,సీనియర్ నాయకులు బండారు వెంకన్న,బండారు దయాకర్,కదిరి సురేందర్,మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,వోలం శీను, నారాయణరెడ్డి,చింతకుంట్ల యాదగిరి, చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి బాలు నాయక్, వెంకన్న, పందుల సారయ్య,రాంబాబు, శ్రావణ్, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయినపల్లి వినోద్ కుమార్ ను కలిసిన

**-వర్ధన్నపేట బీఆర్ఎస్ నాయకులు....**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ను వారి స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల,పట్టణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం మండలం,పట్టణంలోని పార్టీ పరమైన సమస్యల మీద వినోద్ కుమార్ తో చర్చించారు.సానుకూలంగా స్పందించిన బోయినపల్లి సమస్య ఏదైనా నాకు చెప్పండి నేను అధిష్టానానికి అందిస్తానని స్పష్టం చేశారు. పార్టీ మీద ప్రగాఢ విశ్వాసంతో ఉండండి అధిష్టానం అందరిని గమనిస్తుంది.పార్టీ కోసం కష్టపడ్డ వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సీనియర్ నాయకులు కంజర్లరవికుమార్, మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వరవు,మాజీ వర్ధన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొచ్చు జ్యోతి,యాదగిరి యాదవ్ మాజీ ఇల్లంద గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,వర్ధన్నపేట పట్టణ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందుగుల నరసయ్య, ఐనవోలు దేవస్థానం మాజీ డైరెక్టర్ చందు సాయిలు, జిల్లా నాయకులు శ్రీరామోజు యాకాంబ్రచారికంజర్ల మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జోగు అంజయ్య నియామకం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల పరిధిలోని గోల్నేపల్లిగ్రామానికి చెందిన జోగు అంజయ్యను తెలంగాణఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్,నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జోగు అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞత తెలిపారు.

## భాగ్యరధి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు...



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
చింతల్ లోని భాగ్యరధి జూనియర్ కళాశాలలో ఐదవ రోజున బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు.విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అలరించారు.ఆటపాటలతో సాంప్రదాయ వేషాధారణతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ గౌరీదేవిని పూజించారు.విద్యార్థులు బతుకమ్మలను నిమజ్జనం చేసి ఒకరినొకరు తాము తెచ్చుకున్న సద్దులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎన్. వెంకట్ రెడ్డి, సిహెచ్.గోవిందరెడ్డి, జి.రమేష్ బాబు, కె. రామకృష్ణ , ఎన్.జై శంకర్ గౌడ్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్ నందు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలు జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యకర్తలు కేక్ కట్ చేసి గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేసముద్రం స్టేషన్,అమీనాపురం, సబ్ స్టేషన్ గ్రామపంచాయతీల మహిళా సిబ్బంది కి,ఆశ వర్కర్ లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిగిరి సాంబయ్య,తరాల వీరేష్,బాదావత్ పవన్,మిట్ట గడుపుల యాకూబ్,జూకంటి కుమారస్వామి,జాటోత్ రమేష్,చిట్ల సంపత్, అజ్మీర,రమేష్,కాముని కుమారస్వామి,కళ్లెం,శ్రీనివాస్ రెడ్డి,మాసాడి శ్రీనివాస్,సామ సుధాకర్ రెడ్డి,మందుల కృష్ణమూర్తి,సోమరపు శ్రీరాములు, లింగాల నేతాజీ, మహేందర్, నరేటి కొమురయ్య,పృధ్వి,బోరెడ్డి వీరారెడ్డి,కొయ్యడ అశోక్,ఏడు నూతల విజేందరరెడ్డి, భూక్య శ్రీనివాస్,వెంకటాచారి, గుగులోతు రాము,జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, వేల్పుగొండ ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు..



**తరంగాలు ప్రతినిధి / వరంగల్:**
తొర్రూర్ మండల కేంద్రంలో గత రెండురోజుల క్రితం కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ ఓపెనింగ్ లో ప్రమాదవశాత్తు స్టేజి కూలి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదు లోని అపోలో హాస్పిటల్ నందు వైద్యుల పర్యవేక్షణలో ఝాన్సీ రెడ్డి చికిత్స పొందుతున్నారు.ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆసుపత్రికి వెళ్లి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట,పాలకుర్తి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఏలే చంద్రశేఖర్

**-భాజపా రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ ఏలే చంద్రశేఖర్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా దుర్గాదేవి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామికవేత్త భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎలే చంద్రశేఖర్ దుర్గాదేవిని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమం వేద బ్రాహ్మణులు నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తున్న దుర్గాదేవిశరన్నరాత్సవాలలో పూజా కార్యక్రమంలో పాల్గొనిన భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ కు శివాజీ యువజన సంఘం సభ్యులు మరియు దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు శిష్టి సతీష్, కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బచ్చు శ్రీనివాస్ గుప్తా, మాటూరి కృష్ణ, పాతకోట నరేష్, మాటూరి శివ, ఆమనగంటి శివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నప్రసాద కార్యక్రమం

**-ఉత్సవ కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో జై భవాని వీర శివాజీ యువజన సంఘం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివాజీ యువజన సంఘం ఉత్సవ కమిటి అధ్యక్షులు శిష్టి సతీష్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్ సలహాసూచనలుదార్లుమాటూరి కృష్ణ,గట్టు రాజు,పాతకోట నరేష్,నిరుడు కృష్ణ, మైసోళ్ళ ప్రశాంత్, శ్రీకాంత్,మచ్చగిరి,వేణు,శ్రీకాంత్.సోమ శ్రావణ్ కుమార్,శిష్టి సాయి,భువనగిరి,కల్కూరిమధు,నవీన్,అమనగంటి శివకుమార్ తమ్మలపవన్, నరేష్,మైసోళ్ళ హరీష్,మాటూరి ప్రభాస్,దుర్గా చారి, మాటూరి యశ్వంత్, ఆవనగంటి కార్తీక్, సోకం శివ,శిష్టి కౌశిక్, సిద్దు,భువనగిరి శీను తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి వేడుకల్లో ఎమెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్తరంగాలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి కౌసల్య కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా శ్రీ వెంకట శివ శ్రీరామ ఆంజనేయ లలిత అమ్మవారి ఆలయంలో 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ఏర్పాటు చేసిన దుర్గా దేవి అమ్మవారిని సందర్శించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వార్లకు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్, బౌరంపేట్ పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కార్పొరేటర్ బాలాజీ నాయక్, నిజాంపేట బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు చందు,స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిని వేధించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

**-దళితులంటే అంత చిన్న చూపా.**

**తరంగాలు /కురవి :**

తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం కురవి మండల అధ్యక్షులు ఇరుగు వెంకన్న అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న పూలమాలవేసి విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు,విద్యావంతుల సిండికేట్ రాష్ట్ర కన్వీనర్ గూగుల్ కిషన్ నాయక్ మాట్లాడుతూ కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామం చెందిన పంచాయతి కార్యదర్శి వంగూరి నాగలక్ష్మిని అదే గ్రామానికి సంబంధించిన దొంతు యాదగిరి గౌడ్(డి.వై.గిరి) అను అతను ఒక సంవత్సరం నుండి తట్టుపల్లి గ్రామానికి పంచాయతీ సెక్రెటరీగా నిధులు నిర్వర్తిస్తున్న అధికారిని మానసిక ఒత్తిడికి గురి చేస్తూ...వేధింపులకు గురి చేస్తూ.. లైంగికంగా వేధిస్తూ ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డ డి.వై.గిరి వెంటనే అరెస్టు చేయాలని పలు దళిత గిరిజన సంఘాలు అంబేద్కర్



విగ్రహం ముందు నిరసన తెలిపి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మిని పలు దళిత,గిరిజన సంఘాలు పరామర్శించి,కురవి మండల కేంద్రానికి విచ్చేసి తట్టుపల్లి గ్రామానికి పంచాయితీ కార్యదర్శి గా పనిచేస్తున్న పలు ఇబ్బందులకు గురిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు అన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి.. పలు సంఘాలు మాట్లాడుతూ... డి.వై.గిరి గౌడ్ డివైగిరిని వెంటనే అరెస్టు చేయాలని **ఎమ్మార్పీఎస్** జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్,ఆల్ ఇండియా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సోమవారపు వీరస్వామి, బహుజన సమాజ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు ఐయితం ఉపేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, అంబేద్కర్ యువజన సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు మాట్లాడుతూ... డి.వై.గిరి గతంలో కూడా దళిత మహిళలపై ఎన్నో సంఘటనల మహిళలపై వివక్షత చూపుతూ గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు చవిచూడడం జరిగిందని వారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కామెండ్ల వీరన్న,స్కూల్ మాజీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య,ఇరుగు రవీందర్,కందిపాటి వీరన్న,మండల యూత్ నాయకులు కొర్ని అనిల్,జంగం రవి,మహంకాళి మల్లయ్య,పలు సంఘాలు నాయకులు పాల్గొని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రెటరీగా గండురాజు నియామకం

**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజి రాజ్యసభడు ఆర్. కృష్ణయ్య, చేతుల మీదుగా. తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా, గండు రాజు ముదిరాజు ను నియమించిన్నట్టు. నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి పగడాల సుధాకర్ ముదిరాజ్ కన్వీనర్ ఉజ్జ కృష్ణ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. బీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన జాతీయ కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు సుధాకర్ కు ధన్యవాదాలు తెలుపుతూ. అలాగే బీసీ సంక్షేమ సంఘం కోసం తనవంతుగా కృషి చేస్తానని గండు రాజు ముదిరాజ్ అన్నారు. జాతీయ అధ్యక్షులకు మరియు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

# దక్షిణాఫ్రికాలో మెరిసిన మహబూబాబాద్ జిల్లా సీరోల్ అమ్మాయి



**తరంగాలు -డోర్నకల్ అర్సీ**

దక్షిణాఫ్రికాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్లో ఇండియా తరఫున 76 కేజీల విభాగంలో మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలానికి చేందిన సుకన్య రజతం సాధించింది. జాతీయ స్థాయిలో పతకం గెలవడంతో జిల్లాలో ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారు. తన సొంత గ్రామంలో సంబురాలు అంబారాన్నంటాయి. అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని తెలుగునాట ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ మహిళ సభ్యత్వ నమోదు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**

నెక్కొండ మండలంలోని సాయి రెడ్డి పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ గ్రామంలోని మహిళ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు లావుడ్య మేగ్య నాయక్,లావుడ్య సరిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు సిరీష,కాంగ్రెస్ మండల నాయకురాలు బైకని రజీత,కాంగ్రెస్ మహిళానాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగాల సరోజనకు నివాళులర్పించిన

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్..**

**తరంగాలు/నర్సంపేట ఆర్సీ:**



నెక్కొండ పట్టణంలోని రెండవ వార్డుకు చెందిన ఇనుగాల సరోజన అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సరోజన పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు, మెట్టు నరసింహారెడ్డి,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, పేరాల ఉపేందర్,రాపాక అనిల్, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారం గౌడ సంఘం అధ్యక్షుడిగా జనగం చిన్న యాకయ్య

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**



వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడిగా జనగం చిన్న యాకయ్య, ఉపాధ్యక్షులు కత్తి రాజు, కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యువజన సంఘం కార్యదర్శి కత్తి చిరంజీవి, కత్తి నరేందర్, కత్తి మల్లేశం, ఇలాసాగరపు రాజయ్య,గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పున్నం రాజు పుట్టినరోజు వేడుకలు

**-వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు...**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వీర అభిమాని,నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్నం రాజు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ హాజరై కేక్ కట్టింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్,జన్ను మురళి, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫీక్,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, మైదం రాకేష్,పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ సల్మాన్,పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్తగట్టు ప్రశాంత్, ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్న విద్యార్థులు**







**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో వివిధ స్థాయిలలో ఉద్యోగ, వ్యాపారాలు చేసుకుంటున్న విద్యార్థులు తమ స్నేహితులను ఆత్మీయ పలకరింపులతో పలకరించుకొని అలింగణం చేసుకొని ఆనందించారు. మొదటగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు బ్యాండ్ వాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. రాయలసీమ చిన్న ప్రవీణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులను ఘనంగా పూల బొకేలు,మేమేంటో, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు తమ యొక్క జీవిత అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. విద్యార్థులు తమకు విద్యావృద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 26 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు ఆత్మీయ పలంకరింపులతో ఆనందం వెల్లువిరిసింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ఆత్మీయ సమావేశాలు మరెన్నో నిర్వహించాలని తెలిపారు. తమ పాఠాలు బోధించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తోటకూరి శ్రీధర్, కొండేటి మధు, సీతలే హేమంత్,తుమ్మల శ్రీధర్,గిరి ప్రసాద్,అయిత రవి, కుక్కల ఎల్లేశం, సంకూరు శ్రీనివాస్, నగేష్,వెంకటరాజు, మైదం రజిత, గీర్వాణి, శ్రీదేవి, భాగ్య, సుజాత, హసీనా, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరుకు సాగు నీళ్లు వచ్చేలా చెసిన అపర భగీరథుడు కేసీఆర్

**-ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో కాళేశ్వరం నుండి మలన్నసాగర్ మీదగా కొండపోచమ్మ నుండి గంధమల్లకు, గంధమళ్ళ నుండి ఆలేరుకు సాగు నీళ్లు వచ్చేలా చేసిన అపర భగీరథుడు కెసిఆర్ కి ధన్యవాదాలు అని అన్నారు. రైతులందరూ కెసిఆర్ కి రుణపడి వుందాం. రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు, ఆరోపణలని తిప్పికొట్టి నిండుకుండలా బలంగా నిలబడిన కాళేశ్వరం అని అన్నారు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచందర్ నాయక్




**తరంగాలు/కురవి:** మరిపెడ మండల కేంద్రంతో పాటు బంగ్లాలో పట్టణంలో నిర్వహించిన అట్ల బతుకమ్మ వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచందర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు మరింత ముందుకు తీసుకెళ్ళేలా సామూహికంగా బతుకమ్మ ఆడుతూ.. పూలను పూజిస్తూ.. ప్రకృతిని ప్రేమిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకోవాలని అన్నారు. జీవన వైవిధ్యానికి ప్రతీక,బతుకు పోరాటానికి సంకేతమైన బతుకమ్మ పండుగను ఐదో రోజు జరుపుకుంటున్న తెలంగాణ ఆడబిడ్డలందరికీ అట్ల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# వయోవృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూసుకోవాలి

**-వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య...**







**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** వయోవృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం కాజీపేట రెహ్మత్ నగర్ లోని సీఎస్ఐ చర్చి77సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల సన్మాన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను శాలువాలతో సత్కరించారు. అనంతరం దేవి నవరాత్రి ఉత్సవలలో భాగంగా రెహ్మత్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కన్న తల్లిదండ్రులను, వయో వృద్ధులను చిన్న పిల్లల వలే జగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారిని మరింత శ్రద్ధగా చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆ ప్రభువు దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, సంతోషామైన, ఆనందకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి నివాసానికి వెళ్లి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరంమంత్రి నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య.ఎంపీ పోరిక బలరాం నాయక్,కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రాంమ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు స్వర్ణ వరద రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# టి.ఎన్.జి.ఓస్. ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక

**-టి.ఎన్జిఓస్ భవన్ లో జాతరను తలపించిన ఐదోరోజు బతుకమ్మ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** టి.ఎన్జిఓస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అట్ల బతుకమ్మ వేడుక ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ మిజమ్ముల్ ఖాన్ ఆదేశాల మేరకు టి.ఎన్జిఓస్ భవన్ లో ఆదివారం సాయంత్రం జిల్లా కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు పెద్దఎత్తున ఉత్సాహంగా,భక్తిశ్రద్ధలతో పాల్గొని బతుకమ్మ గీతాలు ఆలపిస్తూ బతుకమ్మ ఆడారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభ సూచకంగా గౌరమ్మకు కుంకుమ, పసుపు సమర్పించి బతుకమ్మ వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి టిజిఈజెఏసి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, 54వ వార్డు కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణా సంస్కృతీ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకను నూతన ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మను ఘనంగా జరుపుకునే అవకాశం కలిపించినందుకు ఏలూరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి,మంత్రులకు కృత్షతలు తెలిపారు. జిల్లా అధికారుల సహకారంతో తెలంగాణాలో అత్యంత ప్రతిష్టత్మాకమైన బతుకమ్మ పండుగను జరిపేందుకు జిల్లా కలెక్టర్, టిఎన్జిఓస్ యూనియన్ కు అవకాశం కలిపించడం పట్ల తామంతా యావత్ ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి బతుకమ్మ వేడుకకు హాజరైన ప్రతీ ఉద్యోగికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొణిదెన శ్రీనివాస్, జడ్ జయపాల్ విజయకుమార్,ఎస్ లలిత కుమారి, కొమరగిరి దుర్గాప్రసాద్, I పొట్టపెంజర రామయ్య, గుంటుపల్లి శ్రీనివాస్, తాల్లూరి శ్రీకాంత్,సగ్గుర్తి ప్రకాష్,బుసా చంద్రశేఖర్,పెద్దినేని రాధాకృష్ణ ,రవిచంద్ర, కొప్పుల దిలీప్, సెర్ఫ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మన్ రావు, కందుల విజయ్,భవాని, వీణా,రవి, మన్మధరావు, ప్రవీణ్,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుక ప్రతీ ఇంటి పండుగ...ఏలూరి...బతుకమ్మ పండుగ ప్రతీ ఇంటి పండుగ అని ఏలూరి పేర్కొన్నారు. టిఎన్జిఓస్ ఆధ్వర్యంలో భవన్ లో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ,బతుకమ్మ విశిష్టత ను వివరించారు. ప్రతీ ఉద్యోగి భక్తితో,ఆనందంతో పాల్గొనే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.

# తాడిశెట్టి క్రాంతి కుమార్ కు మహాత జ్యోతి బా పూలే పురస్కారం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** ఉద్యమకారుడు తాడిశెట్టి క్రాంతి కుమార్ కు బీసీ రైటర్స్ వింగ్ వారి మహాత జ్యోతి బా పూలే పురస్కారం-2023 లభించింది. సమాజంలో మెజారిటీ ప్రజలైన బీసీల జీవితాల పట్ల విశేష కృషి చేస్తున్న వారికి ప్రతీ రెండు సంవత్సరాలకు ఈ పురస్కారం అందజేస్తున్నామని బీసీ రైటర్స్ వింగ్ ఫౌండర్ అధ్యక్షులు చింతం ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బీసీ సాహిత్యం సాంస్కృతి అస్తిత్వం తదితర రంగాల్లో కృషి చేసిన ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ నెల 8న వరంగల్ హంటర్ రోడ్డు లో గల సత్యం ఏసీ కన్వెన్షన్ హాల్ లో జరిగే బీసీ లిటరరీ ఫెస్టివల్-2024 భాగంగా ఈ పురస్కారం అందజేయనున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా తాడిశెట్టి క్రాంతి కుమార్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణి చేసిన దికొండ రసజ్ఞ



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నర్సంపేట మండలం ఇటికాలపల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన ఇటికలపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దీకొండ రసజ్ఞ,గోనె రవి,వరిపెల్లి అనిల్ కు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దూపటి మల్లయ్య గౌడ్,సొసైటీ వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్, ఆకుల తండా సర్పంచ్ బానోత్ రాము,ఎన్ఎస్యుఐ జిల్లా ప్రెసిడెంట్ జేయారపు అఖిల్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భుక్య శివ, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రమేష్,మైనార్టీ అధ్యక్షులు ఎండి అఫ్జల్,గ్రామ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె అశోక్,మాజీ వార్డు సభ్యులు ఇండ్ల రమేష్, కార్యదర్శి పెండ్యాల బిక్షపతి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోడిగే క్రాంతి కుమార్,గౌడ్ సింగిరెడ్డి నరేష్,గౌరబోయిన సంతు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు జ్యోతి కి సావిత్రీ భాయ్ ఫూలే క్రాంతి జ్యోతి పురస్కారం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఆచార్య ఏటూరు జ్యోతి కి బీసీ రైటర్స్ వింగ్ వారి సావిత్రీ భాయ్ ఫూలే క్రాంతి జ్యోతి పురస్కారం-2023 లభించింది.సమాజంలో మెజారిటీ ప్రజలైన బీసీల జీవితాల పట్ల విశేష కృషి చేస్తున్న వారికి ప్రతీ రెండు సంవత్సరాలకు ఈ పురస్కారం అందజేస్తున్నామని బీసీ రైటర్స్ వింగ్ మహిళా కన్వీనర్ రామినేని కవితా ఒక ప్రకటనలో తెలియజేశారు. బీసీ సాహిత్యం సాంస్కృతి అస్తిత్వం తదితర రంగాల్లో కృషి చేసిన ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.ఈ నెల 8న వరంగల్ హంటర్ రోడ్డు లో గల సత్యం ఏసీ కన్వెన్షన్ హాల్ లో జరిగే బీసీ లిటరరీ ఫెస్టివల్-2024 భాగంగా ఈ పురస్కారం అందజేయనున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆచార్య జ్యోతి కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నర్సింహానంద్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

-ముస్లింల డిమాండ్...





**తరంగాలు ప్రతినిధి /హనుమకొండ:**
మహమ్మద్ ప్రవక్త మీద వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యతి నర్సింహానంద్ సరస్వతి పై కేసు నమోదు చేయాలని జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ముస్లింలు హనుమకొండ పోలీస్ స్టేషన్ కు చేరి కంప్లైంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ లో జరిగిన ఒక సభలో యతి నరసింహ నంద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి,దేశ ముస్లింల మనో భావాలను దెబ్బతీసినట్లు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ పోలీస్ స్టేషన్లో మత పెద్దలు కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సిఐ కంప్లైంట్ తీసుకొని ఎఫ్ ఐ ఆర్ చేస్తామని సనుకూలంగా సమాధానం ఇవ్వడం జరిగిందిన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ సజ్జి, మహామ్మద్ నాయబ్ రాసుల్.,మహమ్మద్ ఉమర్ అలీషా ఖాదిరి ముతవల్లి దర్గా, మహమ్మద్ నయీముద్దీన్, అజర్ ఖాన్, మహమ్మద్ టౌసిఫ్, అదిల్ షరీఫ్, సయ్యద్ ఫిరోజ్ అలీషా, మహమ్మద్ యూసఫ్ ఖాద్రి, మహమ్మద్ అన్వర్ అలీషా, మహమ్మద్ అదీబ్, సల్మాన్, సయ్యద్ అర్ సాలన్, మహ్మద్ అస్లం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయాలి

-వై.విక్రమ

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రజా సమస్యలపై ఆందోళనలు చేసి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ తెలిపారు. ఆదివారం ఎన్ ఏస్ టి రోడ్ లో 51, 52 డివిజన్ల శాఖ మహాసభలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను సీనియర్ నాయకుడు ఏస్ కె .బుడేన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వై విక్రమ్ మాట్లాడుతూ వీధిలైట్లు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో 51,52 డివిజన్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అని తెలిపారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఆందోళనలు నిర్వహించి సమస్యలు




పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. నగరంలో వెంటనే అర్హత వున్న వారికి రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి ఎన్ ఏస్ టి రోడ్ సరితా క్లీనిక్ సెంటర్ వరుకు 100 అడుగుల రోడ్ విస్తరణ చేయాలి అని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ నుంచి నూతన బస్టాండ్ కు వెళ్ళడానికి ఎన్ ఎస్ టి రోడ్ కీలకమైనది అని వెంటనే రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు దేవళ్ళ వీరబాబు, సిహెచ్ భద్రం , పెద్ద హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు నూతన 51, 52 డివిజన్ల శాఖ కార్యదర్శులు గా ఏస్ కె.చిన్న హుస్సేన్, మల్లికార్జున్ రెడ్డి ఎన్నిక అయ్యారు.

# గ్యాంగ్ రేప్ కు పాల్పడిన ముగ్గురు యువకులు అరెస్ట్

**తరంగాలు/ వరంగల్ క్రైమ్ :**
గ్యాంగ్ రేప్ కు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు.వరంగల్ ఎసిపి నందిరామ్ నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం భూపాలపల్లి హనుమాన్ నగర్ కి చెందిన తాటి శివ రాజ్ కుమార్,జెట్టి తండ్రి పేరు కుమార్, భూపాలపల్లి సింగరేణిలో మజ్దూర్ గా పని చేస్తాడు.శివరాజ్ కుమార్ బాలాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలేజి, లక్నేపల్లి లో బీటెక్ సెకండ్ ఇయర్ సిఎస్సి చదువుతున్నాడు. అతనికి గోదావరిఖని కి చెందిన కూచన మణి దీప్ ఫ్యామిలీ ఫ్రెండ్, అతని ద్వారా తన కాలేజి లో ఈసీఈ ఫైనల్ ఇయర్ చదివే సీనియర్ కొడం వివేక్ తో పరిచయం ఉంది . భూపాలపల్లి లో తన స్నేహితులు పుట్టపాక శరత్ ద్వారా బాధితురాలు గత మూడు సంవత్సరాల క్రితం పరిచయం అయింది. అప్పటినుండి ఆమెతో నార్మల్ గా ఫోన్ లో మాట్లాడుకునే వాళ్లు,తను లవ్ ప్రపోజల్ చేస్తే ఆమె తన లవ్ రిజెక్ట్ చేసి, మనమిద్దరం ఫ్రెండ్స్ గా ఉందామని చెప్పగా,తను దానికి అంగికరించాడు కాని ఎలాగైనా ఆమెను అనుభవించాలని డిసైడ్ అయ్యాడు.అప్పటి నుండి తరుచుగా ఆమె తో ఫోన్లో మాట్లాడేవాడు.తేదీ:15-9-2024 రోజున మణిదీప్,శివరాజ్,వివేక్ లను కలవడానికి బిట్స్ కాలేజీకి లక్నపెల్లికి వస్తాడు. కొద్దిసేపు మాట్లాడుకున్న తర్వాత మణిదీప్ ఎక్కడికైనా వెళ్లి భోజనం చేద్దామని అడుగగా, శివరాజ్ కుమార్ బాధితురాలు గురించి తన స్నేహితులకు చెప్పి ఆమెను ఎలాగైనా అనుభవించాలని తన మనస్సులో వున్నా కోరికను



మణిదీప్, వివేక్ లకు చెప్పగా వాళ్ళు ఇద్దరు నీకు మేము సపోర్ట్ చేస్తాం కాని మాకు కూడా అవకాశం ఇవ్వాలని అడుగగా, దానికి శివరాజ్ సరే అని, ముగ్గురు కలిసి బలవంతంగా అయినా ఆమెను అనుభవించాలని ఒక పథకం వేశారు.పథకం ప్రకారం వెంటనే ఆమె కి కాల్ చేసి బయటకు వస్తావా లంచ్ చేద్దాం అని అడుగగా, నమ్మి ఆమె ఓకె అని చెప్పగా ముగ్గురు కలిసి వెంటనే మణిదీప్ కారులో బొల్లికుంట వెళ్లి వాగ్దేవి కాలేజి గేట్ ముందు కారు ఆపి వేచి యుండగా,ఆమె మద్యాహ్నం సమయములో రాగా, తనతో పాటు వేరే ఇద్దరు కారు లో వుండగా ఆమె భయపడి రాను అంటుండగా శివరాజ్ ఆమెను చేయి పట్టుకుని బలవంతంగా కారు లోకి లాగి తన పక్కన కూర్చోమని అనగా కూర్చున్నది.ఆమెతో శివరాజ్ వరంగల్ లో టెంపుల్ కు వెళ్ళి తరువాత హెూటల్ కు వెళదాం మేము చెప్పినట్లు వినకుంటే చంపుతాం అని బెదిరించి వరంగల్ కు తీసుకోని వచ్చారు.వెళ్లి పోచం మైదాన్ సెంటర్ దగ్గర ఒక వైన్ షాప్ లో 3-బీర్లు కొని,బస్టాండ్ సమీపంలో వున్నా క్రిస్టల్ ఒయో లాడ్జి కి తీసుకెళ్లారు.తర్వాత వాళ్ళు అనుకున్న ప్రకారం ముగ్గురు కలిసి బలవంతంగా ఆమెను మానభంగం చేశారు. తర్వాత ఆమె అరుస్తూ కేకలువేయగా , అంతలో లాడ్జి వాళ్ళు కూడా వచ్చి వాళ్ళని రూమ్ ఖాళీ చేయమని అనగా వాళ్ళందరూ బయటకు వెళ్లిపోయారు.ఆమె కూడా ఆ రూమ్ లో నుండి వచ్చి బయటకు వెళ్లిపోయింది.ఆమె వెళ్లిపోతుండగా ఆమెను జరిగిన విషయం ఎవరికైనా చెబితే రైలు క్రింద పడేసి చంపుతాము అని బెదిరించారు.తర్వాత అమ్మాయి కాలేజీలో తెలిస్తే ఎగ్జామ్స్ రాయనివ్వరని భయపడి ఇంట్లో చెప్పలేదు. తర్వాత ఇంటికి వెళ్లి వాళ్ళ అమ్మకి చెప్పి కేసు నమోదు చేశారు.తరువాత ఆ అమ్మాయి పోలీస్ కేసు పెట్టిందని తెలిసి ముగ్గురం కలిసి శనివారం రోజు సాయంత్రం మూడు గంటల సమయంలో వాళ్ళ కాలేజీ ముందు ఉన్న గురుకులం స్కూలు కాంపౌండ్ వాల్ పక్కన మహేశ్వరం వెళ్లే కచ్చా రోడ్డులో పోలీస్ లకు లొంగి పోదామని మాట్లాడుకునే సమయంలో పోలీస్ వారు పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది. వారి ముగ్గురు నుండి మూడు సెల్ ఫోన్లు మరియు మణిదీప్ దగ్గర నుండి కారుని స్వాధీనపరచుకొని ఇంతేజారి గంజ్ సిఐ మచ్చ శివకుమార్ వాళ్ళ ముగ్గురిని రిమాండ్ కి తరలించారని వరంగల్ ఏసీపీ తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

-మోకుదెబ్బ రమేష్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
ఉద్యోగంలో చేరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ పట్టణం లోని రంగశాయిపేటలో నక్కలపల్లి రోడ్ లోని జిఎం కన్వెన్షన్ హాలులో పోచమ్మ మైదానం లోని విద్యుత్ శాఖ లో హెల్పర్ గా చేరి 35 సంహోత్సరాలు పని చేసి ఫోర్మెన్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు.పదవీ విరమణ పొందిన మదూరి సోమయ్య గౌడ్ -సునీత గౌడ్ దంపతులకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమయ్య గౌడ్ -సునీత గౌడ్ దంపతులను మోకుదెబ్బ, వరంగల్ గోపా ఆధ్వర్యంలో శాలువా, బొకేతా తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ విధినిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించి ఉన్నత అధికారుల సోమయ్య గౌడ్ మన్ననలు పొందడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన సోమయ్య గౌడ్ ప్రజా క్షేత్రంలో ఉండి సేవా కార్యక్రమంలో ముందుండాలని పేర్కొన్నారు. ప్రజా సేవా నిర్వహించడం కోసం సోమయ్య గౌడ్ కు ఆయురారోగ్యాలతో ఉండేలా ఆ భగవంతుడు ఆశీస్సులు ప్రసాధించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోపా గౌరవ అధ్యక్షులు పోశాల పద్మ -స్వామి గౌడ్,కన్నా సాంబయ్య గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్, జక్కుల మధు గౌడ్, పోశాల సురేష్ గౌడ్,సాక్షి వెంకట్ గౌడ్,కందుకూరి లక్ష్మినారాయణ గౌడ్ ఉట్కూరి అశోక్ గౌడ్,నర్మట వెంకట్ రమణ గౌడ్,నర్మెట రాజయ్య గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కురవి మాజీ ఎంపిటిసి వద్దుల సురేందర్ రెడ్డికి మాతృవియోగం...

-జయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన...

-ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచందర్ నాయక్...



**తరంగాలు/ కురవి:**
కురవి మాజీ ఎంపిటిసి వద్దుల సురేందర్ రెడ్డి తల్లి వద్దుల జయమ్మ మహబూబాబాద్ లో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేతో పాటు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మి అవతారంలో భద్రకాళి అమ్మవారు...









**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మహాలక్ష్మి అవతారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్రదీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్టానం చేస్తుండగా అమ్మవారు ఈ సాధకుడు ధనం కోసం చేస్తున్నాడేమో, ఎందుకంటే ధనమూలమిదం జగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుష్టానం పట్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్ని స్తుంది. అనటానికి సంకేతంగా అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించడంలోని నేపథ్యం. నవదుర్గా కల్పోక్త నవరాత్ర పూజా విధానాన్ని అనుసరించి అమ్మవారిని కూష్మాండి మరియు గిరిజా క్రమాలలో పూజారాధనలు జరిపారు. కూష్మాండి క్రమంలో అర్చించడం వల్ల సాధకుడు నుండి అసూరి శక్తులు దూరమవుతాయి. గిరిజా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకులకు సకల సౌభాగ్యాలు ప్రాప్తిస్తాయి. ఆదివారం అమ్మవారిని ఉదయం సూర్యప్రభ వాహనం మీద సాయంకాలం హంస వాహనం మీద ఊరేగింపు జరిపారు. ఉదయం సూర్యప్రభ వాహనం మీద సావిత్రిగా అలంకరించి సాయంకాలం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా అలంకరించి ఊరేగించారు. సూర్యప్రభ వాహనం మీద సావిత్రి మాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించిన వారికి ధర్మ శ్రద్ధ ఏర్పడుతుంది. యతో ధర్మ స్థతో జయః అని కదా శాస్త్ర వచనం. ధర్మాన్ని నమ్ముకున్నవాడు విజయం సాధిస్తాడు. అదేవిధంగా హంస వాహనం మీద బ్రాహ్మీమాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన మేధాశక్తి కలిగి ఉంటాడు. మంచి,చెడు విచక్షణ కలిగి ఉంటారు.

**ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలు**

పోలాడి లక్ష్మణరావు- భాగ్యలక్ష్మి దంపతులు, గుంటూరు చిన్నారెడ్డి- స్వాతి దంపతులు,దొంతుల ప్రభాకర్ రెడ్డి- అనిత దంపతులు నామిరెడ్డి విక్రం రెడ్డి- చైతన్య దంపతులు వ్యవహరించిన్నట్లు కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ శేషుభారతి తెలిపారు.

**అమ్మవారిని దర్శించుకున్న సిరిసిల్ల రాజయ్య**

మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటా..







**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య....**




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారనికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. హన్మకొండలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ డివిజన్ కార్యాలయంలో లైఫ్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ 38వార్షిక సదస్సుకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో దేశంలో పేద ప్రజలు పేదలుగానే ఉన్నారని... ధనవంతులు మాత్రం మరింత ధనవంతులుగా మారుతున్నారని అన్నారు. ఎల్ఐసీ షేర్లను అమ్మడం ఎల్ఐసీనీ ప్రయివేట్ పరం చేయడంలో భాగమేనని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం అంబానీ,ఆధానిలకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇన్సూరెన్స్ చేసుకునేది పేద, మధ్యతరగతి ప్రజలు మాత్రమే నని, అలాంటి పేద ప్రజలు లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవడానికి ముందుకు రాకుండా జీఎస్టీ విధించడం దుర్మార్గమని అన్నారు. బీజేపీ పార్టీ ఇప్పుడు ఎం చేసే పరిస్థితిలో లేదని, ఏదైనా చేయాలని చూసినా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని,పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏళ్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి-పోలీసుల వేధింపులు,కుటుంబం భయబ్రాంతులకు గురైన ఘటన

**-వడ్లమూడి ఈశ్వరమ్మ**









**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం లోని ఖానాపురం హవేలీలో వడ్లమూడి ఈశ్వరమ్మ కుటుంబం పోలీసుల వేధింపులతో భయపడి,చట్టపరమైన వివాదం నడుస్తున్న నేపథ్యంలో ఇంటి నుండి బలవంతంగా బయటికి పంపబడ్డారు. 2024 అక్టోబర్ 3న అర్ధరాత్రి సుమారు 1:30 గంటలకు ఈశ్వరమ్మ ఇంటి తలుపులు కొట్టడంతో ప్రారంభమైన ఈ ఘటన, తీవ్ర ఆందోళనను కలిగించింది. గౌరీశెట్టి గోవర్ధన్, చోదవరపు భవాని, మర్రి మంగమ్మ, మర్రి వీరస్వామి పెద్ది ధనంజయ (ట్రాఫిక్) ఎస్ఐ వెంకన్న, ఖానాపురం హవేలీ పోలీసు సిబ్బందితో కలిసి వచ్చారు. ఈశ్వరమ్మ వారి కుటుంబ సభ్యులను ఇంట్లో ఉన్నవారిని తీవ్రంగా బెదిరించి. స్టేషన్ తీసుకెళ్లారు. ముఖ్యంగా, ఈశ్వరమ్మ పెద్ద కుమారుడు వడ్లమూడి నాగేశ్వరరావు కొట్టి నిద్రిస్తున్న ధరణిశ్వర్ వారికి,వారికి సహకరించిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి, ట్రాఫిక్ ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో ఖానాపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసు వాహనంలో కానిస్టేబుళ్లు వారి ఇంటి గేటుకు తాళం వేసి, ఈశ్వరమ్మను తెల్లవారుజామున 3:30 గంటలకు బల్లెపల్లిలోని వారి చిన్న కుమారుడు వడ్లమూడి నరేంద్రబాబు ఇంటి వద్ద దింపారు. ఈ మొత్తం వ్యవహారం, ఇప్పటికే ఖమ్మం కోర్టు, హైదరాబాద్ హైకోర్టు పరిధిలో ఉన్న కేసు, అయినా గాని పోలీసుల కక్షపూరిత చర్యగా అభిప్రాయపడ్డారు. ఈశ్వరమ్మఅక్టోబర్ 4న హైకోర్టులో విచారణకు వెళ్లాల్సిన కేసు నేపథ్యంలో, అక్టోబర్ 3 అర్ధరాత్రి ఈ ఘటన జరిగి,కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయడమే లక్ష్యమని ఆమె ఆరోపించారు. న్యాయ వ్యవస్థ పైన మాకు నమ్మకం ఉందని,మాకు పూర్తిగా న్యాయం జరుగుతుందని మేము ఆశిస్తున్నామన్నారు. వారు కావాలని ఎన్ని ఇబ్బందులు పెట్టినా అంతిమంగా న్యాయం మా వైపే ఉంటుందని మేము నమ్ముతున్నాము. పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా న్యాయం మాకు జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. మమ్ములను పోలీసులు ఎందుకు తీసుకువెళ్లారు పోలీసులు జవాబు చెప్పాలని మీడియాని ఆశ్రయించారు వడ్లమూడి ఈశ్వరమ్మ. మాకు న్యాయం కావాలని ఈశ్వరమ్మ అభిప్రాయపడ్డారు.

# ఈటల నోరు అదుపులో పెట్టుకో

**-టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్..**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటెల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని, ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ మండిపడ్డారు దేశంలో నియంతలు,శాడిస్టులు, సైకోలు ఎవరో దేశ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. 25 రోజుల్లో 18 వేలకోట్ల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని సైకో అంటే అన్నం పెట్టే రైతులను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు పట్టం కడుతున్న మోదీని ఏమని పిలవాలో ఈటెల రాజేందర్ చెప్పాలన్నారు. గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్ లో ఇండ్లు కోల్పోయిన 1000 కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా బిజెపి సర్కార్ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్ చౌకబారు విమర్శలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని వెంకట రమేష్ గౌడ్ హితవు పలికారు.

# నర్సంపేటలో భారీ వర్షానికి కూలిన ఆర్చీలు...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
వరంగల్ జిల్లా: నర్సంపేట పట్టణంలో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి స్వాగత ఆర్చీలు కూలిపోయాయి. అంబేడ్కర్ విగ్రహం 2 వైపులా దేవి శరన్నవరాత్రి వేడుకలకు తాత్కాలిక స్వాగత ఆర్చిలను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. భారీ వర్షం, ఈదురుగారులకు ఆర్చీలు నేలకొరిగాయి. వర్షానికి జనసంచారం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు..



అమ్మవారిని దర్శించుకున్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర దంపతులు

# పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించిన మార్కెట్ చైర్మన్....



**తరంగాలు/ నర్సంపేటఆర్సీ :-**
ఈరోజు నర్సంపేటకి చెందిన పంజాల సుచరిత పుట్టినరోజు వేడుకలకుహాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పాల్గొన్నారు....

# మహా అన్నప్రసాద కార్యక్రమం ఉత్సవ కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో

**తరంగాలు/**
పట్టణ కేంద్రంలో జై భవాని వీర శివాజీ యువజన సంఘం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివాజీ యువజన సంఘం ఉత్సవ కమిటి అధ్యక్షులు శిష్ఠి సతీష్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్ సలహా సూచనలుదార్లు. మాటూరి కృష్ణ. గట్టు రాజు .పాతకోట నరేష్ .నిరుడు కృష్ణ. మైసొళ్ళ ప్రశాంత్. శ్రీకాంత్.మచ్చగిరి.వేణు.శ్రీకాంత్.సోమ శ్రావణ్ కుమార్ .శిష్ఠి సాయి. భువనగిరి . కల్వూరీ మధు. నవీన్.అమనగంటి శివకుమార్ తమ్మల పవన్. నరేష్ .మైసోళ్ళ హరీష్. మాటూరి ప్రభాస్.దుర్గా చారి. మాటూరి యశ్వంత్. ఆవనగంటి కార్తీక్. సోకం శివ.శిష్ఠి కౌశిక్. సిద్దు. భువనగిరి శీను తదితరులు పాల్గొన్నారు

## సినీ నటుడు సుమన్ ను సన్మానించిన వనపర్తి జిల్లా గౌడ సంఘం సభ్యులు



**వనపర్తి అక్టోబర్ 6 తరంగాలు**
వనపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేసిన దక్షిణ భారత సినీ నటుడు తెలుగు సినిమాకు సుపరిచితుడైన సుమన్ గౌడ్ ను స్వాగతం పలుకుతూ వనపర్తి జిల్లా గౌడ సంఘం తరపున ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ సంగమేశ్వర్ గౌడ్ కృష్ణ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్జాల బాలరాజు గౌడ్ ఆర్గనైజర్ సెక్రెటరీ అక్కల నరేంద్ర గౌడ్ మీడియా జిల్లా జాయింట్ సెక్రెటరీ కొండా శ్రీనివాస్ గౌడ్ కన్వీనర్ పురేందర్ గౌడ్ శేఖర్ గౌడు వనపర్తి పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ వనపర్తి మీడియా కన్వీనర్ శివ గౌడ్ వనపర్తి మండలం ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ తిరుపతయ్య గౌడ్ మదనపురం మండల అధ్యక్షుడు మహాదేవన్ గౌడ్ కిరణ్ గౌడ్ వనపర్తి జిల్లా గౌడ సంఘం సలహాదారుడు అమరేందర్ గౌడ్ వనపర్తి మండల ఉపాధ్యక్షుడు సూర్యం గౌడ్ రవీందర్ గౌడ్ పాల్గోన్నారు

## ప్రతి దేవాలయం ఆవరణలో జమ్మి చెట్టు


-మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ఆధ్యాత్మిక కార్యక్రమం
-మైసిగండి శివాలయం, రామాలయం ఆవరణలో జమ్మి చెట్టు నాటిన రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి( LN రెడ్డి)



**కడ్తాల్ అక్టోబర్ 6తరంగాలు**
మైసిగండి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ మొదలుపెట్టిన ప్రతి దేవాలయం ఆవరణలో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మైసిగండి శివాలయం, రామాలయం దేవాలయ ఆవరణలో జమ్మి చెట్టును ఫౌండర్ ట్రస్టీ లక్ష్మీ శిరోలి పంతునాయక్, EO స్నేహలత, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి( LN ´ఒడ్డి),మాజీ సర్పంచ్ తులసి రామ్, మరియు వేద పండితుల చేతుల మీదుగా నాటడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు, హిందూ సంస్కృతి సంప్రదాయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జమ్మి చెట్టును ప్రతి దేవాలయ ఆవరణలో నాటాలనే సంకల్పంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా బ్రహ్మాండంగా జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియ అయిన సంతోష్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆ మైసిగండి అమ్మవారి ఆశీస్సులతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్లు సతీష్, రాజు,మాజీ వార్డు సభ్యులు రామ్ దాస్ నాయక్, మాదారం మహేష్, బాచిరెడ్డి అశోక్ రెడ్డి మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవీ అవతారంలో అమ్మవారు..

-లలితా సహస్రనామ పారాయణం చేసిన మహిళలు



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో శ్రీదేవీ శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.లలితా సహస్రనామ పారాయణం చేశారు.అర్చకులు కలకోట రాంబాబు,శ్రవణ్,ప్రశాంత్ ల నేతృత్వంలో అన్నపూర్ణాదేవీకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు మృతి



- తీవ్ర విషాదంలో కుటుంబ సభ్యులు



**తరంగాలు ప్రతినిధి/ ఐనవోలు:**
పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో ఆదివారం జరిగింది . దింతో వెంకటాపురం గ్రామంలో విషాదం నెలకొంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన యవతి దౌత్ బాజీ శ్రావణి (17), యువరైతు కూకట్ల రాజు(25) వ్యవసాయ క్షేత్రం వద్ద పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం ఉరుములు,ఈదురు గాలులతో వర్షం రావడంతో సమీపంలో ఉన్న దౌత్ బాజీ చిన్న మల్లయ్య అనే వాళ్ళ షెడ్డు కిందకు 7గురు రైతులు వెళ్లారు.ఒక్కసారిగా పిడుగుపాటుతో 7గురు వ్యక్తులు స్పృహ కోల్పోయారు.పది నిమిషాల తర్వాత స్పృహలోకి వచ్చినవారు గమనించగా అక్కడికక్కడే యువరైతు కూకట్ల రాజు, దౌత్ బాజీ శ్రావణి అక్కడికక్కడే మృతి చెందారు.అయితే దౌత్ బాజీ శ్రావణి వయసు 17 సంవత్సరాలు తను చదువుకుంటూ దసరా సెలవులు కావడంతో ఇంటికి వచ్చి తన తల్లికి వ్యవసాయ పనులలో సహాయం చేయడానికి వ్యవసాయ పొలం వద్దకు వచ్చింది.వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచి గాదె శ్రీనివాస్ తీవ్ర మనస్థాపానికి గురి అయ్యాడు.

## రేషన్ బియ్యం అక్రమ దందాకు అడ్డుకట్టవేయలేరా...?

-పేద ప్రజలకు అందాల్సిన బియ్యం పక్కదారి
-నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
-అక్రమ బియ్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి




**హైదరాబాద్ అక్టోబర్ 6 తరంగాలు**
పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న చౌక ధరల బియ్యం అక్రమార్కులకు వరంగా మారింది. యాకత్పురా మలక్పేట్ ఎల్బీనగర్ సైదాబాద్ చంపాపేట్ తదితర ప్రాంతాలలో రేషన్ అక్రమ దందా రెండు రకాలుగా జరుగుతుంది. వ్యాపారస్తులు ఇంటింటికి తిరిగి తక్కువ ధర కి రేషన్ బియ్యాన్ని సేకరించడం .రెండవది రేషన్ దుకాణాల నుంచే దర్జాగా పక్కదారి పట్టించడం అందులో రేషన్ డీలర్ల వద్ద లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని వారికి ఇవ్వాల్సిన బియ్యానికి బదులుగా డబ్బులు ఇస్తూ పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమార్కులకు అమ్ముతూ వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా అన్నట్లుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.అక్రమ దందాను అరికట్టేందుకు అధికారులు , పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్న కానీ మాఫియా అక్రమ దందా మాత్రం ఆగడం లేదు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని సంస్కరణలు తెచ్చినా కానీ సంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినా కానీ ఫలితం లేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రేషన్ షాప్ ల వద్దనుండి పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమ వ్యాపారస్తులు బస్తాలలో నింపుకొని టూ వీలర్ పై బహిరంగంగానే బియ్యం నిల్వ చేసే వారి స్థావరాలకు బియ్యాన్ని చేర్చి అధిక మొత్తంలో జమచేసి గుట్టు చప్పుడు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ తమ అక్రమ రేషన్ వ్యాపారాన్ని నిర్వహిస్తూ అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నట్లు ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టి విచ్చలవిడిగా రెచ్చిపోతున్న వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- రేషన్ బియ్యం అక్రమ దందాను అరికట్టాలి :సివిల్ సప్లై మెంబర్ నాగిళ్ళ రమేష్**

ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు అందించే బియ్యన్ని రేషన్ డీలర్లు అక్రమ వ్యాపారులతో కుమ్మక్కై అక్రమ రేషన్ వ్యాపారాన్ని చేస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకుని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కానీ నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారని, విషయం తెలిసినా కానీ అధికారులు తమకేమి పట్టనట్టు వారి తీరు ఉందని అక్రమ రేషన్ బియ్యం దందాను అడ్డుకోవడం లో పూర్తిగా విఫలమైన అధికారులపైన తగు చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ వ్యాపారులను ప్రో త్సహిస్తున్న వారి రేషన్ డీలర్ షిఫ్ లను వెంటనే రద్దు చేసి చట్టప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని యకత్ పుర సివిల్ సప్లై మెంబర్ నాగిళ్ళ రమేష్ తెలిపారు.

## వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త కార్యవర్గ ప్రమాణస్వీకారం



**వరంగల్ అక్టోబర్ 6 తరంగాలు**
ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులు గా దుబ్బ శ్రీనివాస్ గుప్త నియమితులయ్యారు. జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించారు. వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ గుప్త , ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్ర బాబు గుప్త, కోశాధికారి గందే శ్రీనివాస్ గుప్త ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఖానాపురం మండలం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మల్యాల పోశెట్టి గుప్త ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుండా రామకృష్ణ గుప్త, కోశాధికారి వనమాల కృష్ణమూర్తి గుప్త , పొద్దుటూరి వాసు దేవు గుప్త , గుండాబాలకృష్ణ గుప్త, కళ్లూరి రమేష్ గుప్త , రత్నసాగర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆలేరు అక్టోబర్ 6: తరంగాలు**
ఆలేరు మండలం సారాజ్ పేట గ్రామం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎస్ఎస్సి బ్యాచ్ 1982-83 విద్యార్థులు కేసీఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు మొరిగాడి బాల నరసయ్య గౌడ్ ను కొంతం ఇలా కాంతం శాలువాతో సన్మానం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు అన్నారు. విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నత స్థాయిలో ఎదిగి వారి యొక్క ఉద్యోగాలలో పనులు చేసుకుంటూ ఈరోజు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాలపు వనజ బాల్రెడ్డి, బొమ్మ కంటి బాలరాజ్, ఎలగందుల రామ ఋషి విద్యార్థులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper




## శ్రీను వైట్ల, గోపిచంద్ 'విశ్వం' ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ దర్శకుడు శ్రీనువైట్ల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం విశ్వం. గోపిచంద్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో కావ్య థాపర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా ట్రైలర్‌ను వదిలింది.ఈ ట్రైలర్ చూస్తుంటే.. శ్రీనువైట్ల మళ్లీ తన కామెడీతో అలరించబోతున్నట్లు తెలుస్తుంది. కవ్యా థాపర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, సంగీతం: చేతన్ భరద్వాజ్, నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి, దర్శకత్వం: శ్రీను వైట్ల.

## సినిమా లేకపోతే ఏమి.. వార్తలో ఉంటున్నగా

కనిపించడం లేదు.. అనే పదాన్ని కనిపించకుండా చేయాలనుకుంటున్నారు నటి శ్రీలీల. అందుకే వీలైనంతగా వార్తల్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు.లేటెస్ట్ గా ఆమె ఇండస్ట్రీ గురించి, కాంపిటిషన్ గురించి చెప్పిన మాటలు బాగా వైరల్ అవుతున్నాయి. అసలు ఇండస్ట్రీలో పోటీతత్వం ఉండనే ఉండదని అంటున్నారు ఈ బ్యూటీ.తాను సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నప్పటి నుంచీ ఎవరినీ పోటీగా ఫీలవలేదట మిస్ లీల. ఎవరి ప్రతిభకు తగ్గట్టు వారికి ఆఫర్లు వస్తూనే ఉంటాయని అంటున్నారు.అంతే కాదు, సినిమా ఇండస్ట్రీని పుష్పక విమానంతో పోలుస్తున్నారు ఈ భామ. సినిమా సినిమాకూ తనలో ఉన్న టాలెంట్‌ని మెరుగుపరచుకోవాలన్నది మాత్రమే తన లక్ష్యమని అంటున్నారు శ్రీలీల. ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఉంటే, ఏ ఇండస్ట్రీలోనైనా టాప్‌లో కొనసాగడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.'తన సహ నటీమణుల్లో ఎవరైనా బాగా నటిస్తే వాళ్లను మెచ్చుకోవడంలో తానెప్పుడూ ముందే ఉంటానన్నది శ్రీలీల స్టేట్‌మెంట్.అంతే కాదు, వాళ్లతో పోటీ పడాలనో, వాళ్ల అవకాశాల గురించి ఆరా తీయాలనో తనకెప్పుడూ అనిపించదట. తనిలా ఆలోచిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంటుందని అంటున్నారు ఈ లేడీ.







## 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'.. నిఖిల్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్

కార్తికేయ, కార్తికేయ 2 సినిమాలతో పాన్ ఇండియా హీరోగా ఎదిగాడు టాలీవుడ్ యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్. ప్రస్తుతం ఈ కుర్ర హీరో స్వయంభు తో పాటు ది ఇండియా హౌస్ అనే సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో తాజాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు నిఖిల్. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం అప్పుడో ఇప్పుడో ఎప్పుడో  బొమ్మరిల్లు సినిమాలోని బ్లాక్ బస్టర్ పాట అయిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే పాటను టైటిల్‌గా తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు స్వామిరారా దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తుండగా.. ఛత్రపతి, డార్లింగ్ లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ టాప్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రోడక్షన్స్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ మూవీని దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇక ఫస్ట్ లుక్ చూస్తే లవ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. కన్నడ చిత్రం సప్త సాగరాలు దాటి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది.

## 'ఆ పేరుతో శరీరాన్ని చూపించడం ఇష్టం లేదు

గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ.. తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది అందాల తార ప్రియా భవాని శంకర్. 2017లో తమిళ ఇండస్ట్రీ ద్వారా వెండి తెరకు పరిచయమైన ఈ బ్యూటీ అతనికాలంలోనే మంచి నటిగా గుర్తింపు సంపాదించుకుంది. తమిళంలో వరుసగా సినిమాల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ఇక 2022లో వచ్చిన కళ్యాణం కమణీయం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిందీ చిన్నది. తొలి సినిమాతోనే తన అందం, నటనతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిందీ చిన్నది. తాజాగా డిమోంటీ కాలనీ2తో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఇక ప్రస్తుతం బ్లాక్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరిచేందుకు సిద్ధమవుతోందీ బ్యూటీ. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ముఖ్యంగా గ్లామర్‌కు సంబంధించిన తనదైన శైలిలో స్పందిచింది. గ్లామర్ పాత్రల్లో నటించడంపై ఒకరకంగా ప్రియా భవానీ అసహనం వ్యక్తం చేసింది. ఫ్యాషన్ పేరుతో శరీరాన్ని చూపించడం తనకు ఇష్టం లేదని చెప్పుకొచ్చింది. తన శరీరాన్ని ఎప్పటికీ ఒక వస్తువుగా భావించనని తేల్చి చెప్పిన ప్రియా.. ప్రేక్షకులను రప్పించడం కోసం గ్లామర్‌గా కనిపించడం తనకు నచ్చదని చెప్పింది. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించనని తేల్చి చెప్పేసింది.ఇక.. కెరీర్ పరంగా ఎప్పుడైనా వెనక్కి తిరిగి చూసుకుంటే ఏ విషయంలోనూ బాధపడకూడదనుకుంటానని, అందుకు అనుగుణంగానే ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటానని ప్రియా భవానీ చెప్పుకొచ్చింది. అయితే నెగిటివ్ రోల్‌లో నటించడానికి తాను వెనుకాడనని, అది నా వృత్తి అని చెప్పుకొచ్చింది. ఒక హీరోయిన్‌గా ఫ్యాషన్ పేరుతో కొన్నింటిని ప్రమోట్ చేయలేనని కూడా తన మనసులో మాట బయటపెట్టింది.





## ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నా

### సెట్స్‌లో ఏడ్చా త్రిప్తి డిమ్రి

కెరీర్ ఆరంభంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని, అయినా పట్టుదలతో ఇండస్ట్రీలో నిలదొక్కుకున్నానని చెప్పింది త్రిప్తి డిమ్రి. 'యానిమల్' చిత్రం ద్వారా యూత్‌లో తిరుగులేని క్రేజ్‌ను సంపాదించుకున్న ఈ భామ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇటీవలే 'బ్యాడ్ న్యూజ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాటి రోజుల్ని గుర్తుచేసుకుంది. ' నాకు చదువుపై అంతగా ఆసక్తి ఉండేది కాదు. దాంతో మోడలింగ్ వైపు అడుగుపెట్టా. పేరెంట్స్ కూడా సినిమాల్లోకి వెళతానంటే అంగీకరించలేదుఇండస్ట్రీ కొచ్చిన తొలినాళ్లలో ఏ విషయం మీద అవగాహన ఉండేది కాదు. దాంతో నా సహచర నటీనటులతో సన్నివేశం గురించి చర్చించేదాన్ని. ఒకానొక సమయంలో ఇండస్ట్రీకి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా? లేదా? అనే సందిగ్ధంలో పడ్డాను. 'లైలా మజ్నూ' షూటింగ్ టైమ్‌లో సెట్స్‌లో ఏడ్చాను. వాళ్లు ఏం చెబుతున్నారో, ఆ భాష ఏమిటో అర్థమయ్యేది కాదు. దాంతో ఇంటికెళ్లి రాత్రిళ్లు డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. ఎలాగో నా ప్రారంభ కష్టాల నుంచి గట్టెక్కి విజయాలను దక్కించుకున్నా' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ మూడు సినిమాలతో బిజీగా ఉంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**